రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

మీలో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9696571571

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 01, సంచిక 190, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8 మంగళవారం - 01 - అక్టోబర్ - 2024 , వెల రూ.2/-

## తహసీల్దార్ అడిగితే చార్మినార్, హైకోర్టును కూడా కూల్చేస్తారా.. హైడ్రా చీఫ్‌పై హైకోర్టు ఆగ్రహం




- అమీన్‌పూర్‌లో హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు విచారణ చేపట్టింది
- ఖాళీ చేయనంత మాత్రాన అత్యవసరంగా కూల్చాల్సిన అవసరం ఏముంది
- శని, ఆదివారాల్లో కూల్చివేయొద్దని గతంలో కోర్టు తీర్పులున్నాయని స్పష్టం
- పైఅధికారులను మెప్పించేందుకు చట్టవిరుద్ధంగా పనిచేయొద్దన్నారు

## కుటుంబ సభ్యులు అంగీకరిస్తేనే

# ఫొటో తీయండి

**– ఫ్యామిలీ డిజిటల్ కార్డుల పంపిణీకి సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు**

**డిజిటల్ కార్డులపై – అధికారులతో సీఎం సమీక్ష**

**238 ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలని సూచన**



హైదరాబాద్: ఫ్యామిలీ డిజిటల్ కార్డుల పంపిణీకి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కార్డుల పంపిణీ సమయంలో కుటుంబ సభ్యులు అంగీకరిస్తేనే కుటుంబం ఫొటోను తీయాలన్నారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం గుర్తించిన కుటుంబాన్ని నిర్ధారించాలని సూచించారు. డిజిటల్ కార్డుల కోసం సేకరించే వివరాలను అధికారులు... ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అక్టోబర్ 3 నుంచి 7 వరకు పైలట్ ప్రాజెక్టులో భాగంగా క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక గ్రామం, ఒక పట్టణం చొప్పున మొత్తం 119 నియోజకవర్గాల్లో 238 ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలన్నారు. పైలట్ ప్రాజెక్టు అనంతరం పూర్తి నివేదిక ఇవ్వాలన్నారు. కుటుంబ సభ్యుల మార్పులు, చేర్పుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన చేస్తాం: మంత్రి పొంగులేటి




- సామాన్య ప్రజలకు మేలు జరిగేలా రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన చేయనున్నామన్న పొంగులేటి
- ఉద్యోగుల సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకుంటామన్న మంత్రి
- తహసీల్దార్ల బదిలీలపై త్వరలో ఉద్యోగ సంఘాలతో సమీక్షిస్తామని హామీ

## తిరుమల లడ్డూ ప్రసాదంపై సుప్రీం కీలక వ్యాఖ్యలు.. అక్టోబర్ 3కు విచారణ వాయిదా




- ఏపీ ప్రభుత్వం తరపున సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు
- ఇరువాదనలు విన్న కోర్టు కనీసం దేవుడినైనా రాజకీయాల నుంచి దూరం పెటాలి
- స్పందించిన ధర్మాసనం ఏదైనా అనుమానం ఉన్నప్పుడు సెకండ్ ఒపీనియన్ ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు

## మంగళగిరి నియోజకవర్గం నుంచి స్కిల్ సెన్సస్ కు శ్రీకారం




- ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న స్కిల్ సెన్సస్ కార్యక్రమం
- ఎన్నికల్లో ఇచ్చిన హామీ కార్యరూపం దాల్చుతున్న వైనం
- మంగళగిరి నియోజకవర్గంతో పాటు తుళ్లూరు మండలంలో పైలట్ ప్రాజెక్టు
- 1,61,421 కుటుంబాల నుంచి వివరాల సేకరణ

## బీహార్‌లో వరద బీభత్సం.. బద్దలైన ఆరు బ్యారేజీలు..

## పవర్ గ్రిడ్ కంట్రోల్ రూమ్‌లోకి నీరు



**బీహార్ రాష్ట్రంలోని పలు ప్రధాన నదులు పొంగి పొర్లుతున్నాయి**

**ఇండో – నేపాల్ సరిహద్దు సమీపంలోని జిల్లాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి**

ఢిల్లీ: బీహార్‌లో తీవ్రమైన వరద సంక్షోభం నెలకొంది. ఎగువన ఉన్న నేపాల్‌లో కురుస్తున్న వర్షాల ప్రభావం బీహార్‌పై పడింది.

## మ్యాన్ ఈటర్ పాంథర్ వరుస దాడులు..

## 11 రోజుల్లో ఏడుగురు మృతి




ఢిల్లీ: రాజస్థాన్ ఉదయ్‌పూర్ లో మ్యాన్ ఈటర్ పాంథర్ వరుస దాడులు ఆందోళన కలిగిస్తున్నాయి. దీని దాడిలో ఇప్పటికే పలువురు ప్రాణాలు కోల్పోగా.. తాజాగా ఓ ఆలయ పూజారి ఈ పాంథర్ దాడిలో మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.. గోంగుడా గ్రామంలో మిగతా..2లో

## పాక్ మనతో స్నేహపూర్వకంగా ఉంటే ఆ దేశాన్ని ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కించే వాళ్లం




- మాతో స్నేహంగా ఉంటే మేమే ఆదుకునే వాళ్లమన్న రక్షణ మంత్రి
- ఐఎంఎఫ్ ప్యాకేజీ కన్నా పెద్ద మొత్తం ఇచ్చేవాళ్లమని వెల్లడి
- ఇరుగుపొరుగుతో సత్సంబంధాలు కలిగి ఉండాలని పాక్ కు హితవు

## 'డీఎస్సీ పోస్టులకు 1:3 నిష్పత్తిలో వెరిఫికేషన్.. అక్టోబర్ 9న నియామకపత్రాలు' సీఎం రేవంత్ రెడ్డి


- సచివాలయంలో జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ విడుదల చేసిన సీఎం
- 1:3 నిష్పత్తిలో అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుందని వెల్లడి
- అక్టోబర్ 9న ఎల్‌బీ స్టేడియంలో నియామకపత్రాలు అందజేస్తామన్న రేవంత్
- గ్రూప్ 1 ఫలితాలు ప్రకటించి తెలంగాణ పునర్నిర్మాణంలో వారిని కూడా భాగస్వామ్యం చేస్తాం

**65 రోజుల్లో 11062 ఉద్యోగాల నియామ కాలు పూర్తి**




హైదరాబాద్, సెప్టెంబర్ 30: తెలంగాణ డీఎస్సీ ఫలితాలు ముఖ్యమంత్రి రేవంత్ చేతుల మీదగా సోమవారం (సెప్టెంబర్ 30) విడుదలైన సంగతి తెలిసిందే. డీఎస్సీ-2024 ఫలితాల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మిగతా..2లో

## ఢిల్లీ విమానం ఎక్కడం..దిగడమే సరిపోతున్నది ముఖ్యమంత్రికి..!




- పల్లెలేమో నిధుల్లేక నీరసంతో తల్లడిల్లిపోతున్నాయి..!
- ఫైనాన్స్ కమిషన్ ఫండ్స్ కూడా విడుదల చేయకుండా గ్రామాలను గబ్బుపట్టిస్తున్నారు..!
- పంచాయతీల్లో పాలన గాడితప్పింది..పారిశుద్ధ్యం పడకేసింది .ప్రజలు రోగాల పాలైతున్నారు..!

## పవన్ ఇమేజ్ కు అసలుసిసలు పరీక్ష

- తిరుమల శ్రీవారి లడ్డూ విషయంలో జరిగిన అపచారంపై ప్రాయశ్చిత్త దీక్షను చేపట్టిన పవన్
- తన చేష్టలకు ఊగిపోయే అభిమానులకు తాజాగా పెద్ద పరీక్షే పెట్టారు
- తాజా ఎపిసోడ్ తో ఆయన మాటకు ఉండే ప్రభావం ఎంతన్న విషయం అందరికి అర్థమవుతుంది
- తన తాజా పిలుపుతో తనకు తానే ఒక పెద్ద పరీక్షలోకి వెళ్లిపోయారు
- స్పందన ఎంతన్న విషయంలో పవన్ ప్రాక్టికాలిటీ మిస్ అయ్యారా? అన్నదిప్పుడు చర్చ

**తాను నమ్మిన విషయాల్ని తాను మాత్రమే కాదు..లక్షలాది మంది చేయాలన్న మాట ఎంతవరకు పని చేస్తుందన్నది ప్రశ్న. తిరుమల శ్రీవారి లడ్డూ విషయంలో జరిగిన అపచారంపై ప్రాయశ్చిత్త దీక్షను చేపట్టిన పవన్.. ఇప్పుడు ఏకంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులంతా పదకొండు రోజుల పాటు ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టాలని పిలుపునివ్వటం ఆసక్తికరంగా మారింది.**

మిగతా..2లో



అమరావతి : కొన్ని కాంబినేషన్లు అస్సలు సూట్ కావు. ఈ విషయాన్ని జనసేనాని పవన్ కల్యాణ్ మిస్ అయ్యారా? తన మాటకు.. తన చేష్టలకు ఊగి పోయే అభిమానులకు తాజాగా పెద్ద పరీక్షే పెట్టారు. మరి.. అందులో ఆయన మాట ప్రభా వం ఎంతన్నది ఇప్పుడు

2లో

## హైడ్రా కూల్చివేతలకు బ్రేక్.. కారణాలివే..?

- హైడ్రా.. రెండు నెలలుగా దూకుడుగా ముందుకు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన డైరెక్షన్‌లో ముందుకు సాగుతోంది
- గత రెండు రోజులుగా కూల్చివేతలకు బ్రేక్ వేసింది
- బీఆర్ఎస్, బీజేపీలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తుండడం చూస్తున్నాం




హైదరాబాద్ : హైదరాబాద్ పరిధిలోని ప్రభుత్వ ఆస్తులను కాపాడాలనే లక్ష్యంతో ఏర్పాటైన హైడ్రా.. రెండు నెలలుగా దూకుడుగా ముందుకు సాగుతోంది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో ఏ నిర్మాణాలు ఉన్నా వాటిని కూల్చివేస్తోంది. అలా ఇప్పటివరకు వందల సంఖ్యలో అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసింది. ఏ లక్ష్యంతో అయితే హైడ్రా ఏర్పాటైందో.. ఆ లక్ష్యంతో దూసుకెళ్తోంది. మిగతా..2లో

# తెలంగాణ లో అతిపెద్ద పండుగ దసరా

## దసరా అనగానే గుర్తుకు వొచ్చేది పూల పండుగ అంటే బతుకమ్మ బతుకమ్మ కంటే ముందు కొలిచేది బొడ్డెమ్మ నే బొడ్డెమ్మ ప్రత్యేకత ఇదే.. ఎన్ని రోజులు ఈ పండుగను చేసుకుంటారంటే.




ఖమ్మం,(**నేటి శుభోదయ**): తెలంగాణలో సంప్రదాయబద్ధంగా జరుపుకునే వేడుకల్లో ప్రధానమైనవి బొడ్డెమ్మ, బతుకమ్మ పండుగలు. బతుకమ్మ ఉత్సవాలకు ముందు వచ్చేది బొడ్డెమ్మ. ఈ బొడ్డెమ్మ సంబరాలను ఆడపడుచులు ఎంతో సందడిగా జరుపుకొంటారు బొడ్డెమ్మ పండుగ బతుకమ్మ పండుగకు ముందు వస్తుంది. ఈ పండుగను వివిధ ప్రాంతాల్లో పలు రకాలుగా చేసుకుంటారు. బాద్రపద



మాసంలో వచ్చే మహాలయ అమావాస్యకు ముందు, బహుళపంచమి నుంచి 9 రోజుల పాటు ఈ పండుగను కొంతమంది జరుపుకుంటారు. మరికొంతమంది అయితే 5 రోజులు, మూడు రోజులు దశమి, ద్వాదశి నుంచి జరుపుకుంటారు. ఈ పండుగను బొడ్డెమ్మల పున్నమి అని కూడా పిలుస్తారు. ప్రధానంగా ఈ పండుగను బాలికలు, పెండ్లి కాని అమ్మాయిలు చేస్తుంటారు. ఈ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. అమ్మాయిలు అయితే మంచి భర్త రావాలని దేవుడిని కోరుకుంటారు.బొడ్డెమ్మ పండుగ ప్రకృతి పండుగ. మట్టితో ప్రకృతిలోని పూలతో చాలా విడదీయరాని అనుబంధం ఉంది. మనిషికి, మట్టికి, ప్రకృతికి ఉన్న గొప్పతనాన్ని వివరిస్తుంది. ఇక ఆయా ప్రాంతాలను బట్టి బొడ్డెమ్మ నిర్మాణం మారుతుంది. బొడ్డెమ్మను తయారుచేసే విధానాల్లో ప్రధానంగా ఐదు రకాలుంటాయి. వాటిని పీట బొడ్డెమ్మ, గుంట బొడ్డెమ్మ, పందిరి బొడ్డెమ్మ, బాయి బొడ్డెమ్మ, అంతరాల బొడ్డెమ్మ అని ఐదు రకాల బొడ్డెమ్మలు అని పిలుస్తారు.

బొడ్డెమ్మ ప్రత్యేకత: బొడ్డెమ్మలో బొడ్డ అనే పదానికి అత్తి చెట్టు/ లేదా మేడిచెట్టు/ ఔదుంబర వృక్షం అని కూడా పేరు. ఈ చెట్టును పూజించడానికి కారణం ఎన్నో ఔషధ గుణాలు ఇందులో ఉంటాయి. వివిధ రకాల అనారోగ్య సమస్యలను ఇది క్రమంగా దూరం చేస్తుంది. ప్రధానంగా సంతాన సాఫల్యానికి, మహిళల్లో వచ్చే పలు రోగాలకు ఇది దివ్యౌషధం. ప్రకృతికి, స్త్రీ జీవితానికి గల సంబంధాన్ని వివరించేలా ఈ పండుగ నిర్వహిస్తారు.



### ఈ పండుగను ఏయే ప్రాంతాల్లో చేసుకుంటారంటే..

ఖమ్మం జిల్లాలోని గిరిజన ప్రాంతాలు ఎక్కువగా ఉన్న కొత్తగూడెం భద్రాద్రి వైపు, మహబూబాబాద్‌లో కలిసిన ఖమ్మం జిల్లా మండలాల్లో తెలంగాణ సంస్కృతితో మమేకమైన ప్రాంతాల్లో ఈ బొడ్డెమ్మ పండుగ చేసుకుంటారు.ఈ జిల్లాలో గిరిజన ప్రాంతాలన్నీ దాదాపుగా దట్టమైన అడవుల మధ్యే ఉండటం గమనార్హం. ఈ ప్రాంతాల్లో నివసించే వారికి ఏయే చెట్టు ఎలాంటి అనారోగ్యం పోగొడుతుందో తెలుసు. ఆరోగ్యపరమైన విషయాలకు, అటవీ ప్రాంతంలోని చెట్లు ఎలా ఉపయోగపడుతాయో వారికి బాగా తెలుసు. అందుకే వారిలో కొందరు ఈ పండుగను చేసుకుంటారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని పలు ప్రాంతాల్లో కూడా ఈ బొడ్డెమ్మ పండుగను ఘనంగా జరుపుకుంటారు

### బొడ్డెమ్మను ఎలా చేస్తారంటే:

ఖమ్మం జిల్లాలో అధికంగా పీట బొడ్డెమ్మను అలకరించి పూజిస్తారు. ఈ పండుగ జరుపుకునే వారికి ఓ ఆనవాయితీ ఉంటుంది. బతుకమ్మను పేర్చినట్లు ఇంటింటా బొడ్డెమ్మను పేర్చరు. కేవలం ఆనవాయితీ ఉన్న వారు మాత్రమే ఊరికి ఏ ఒక్కరో దీనిని రూపొదింస్తారు. ఆ బొడ్డెమ్మనే పెళ్లి కాని ఆడపిల్లలంతా కలిసి పూజిస్తారు ముఖ్యంగా పీట బొడ్డెమ్మను తయారుచేయాలంటే చతురస్రాకారంలో ఉన్న చెక్కతో చేసిన పీట కావాలి. పుట్టమన్నును తీసుకువచ్చి. పిండిలో కలిపి పీట మీద గుండ్రంగా ఐదు రకాలుగా పేర్చాలి. పై దాకా గోపురం ఆకారంలో వీటిని చేయాలి. దాని పైన ఓ చిన్న గిన్నె, అందులో పసుపు గౌరమ్మ పెట్టిన తర్వాత బొడ్డెమ్మను తయారు చేయాలి. అనంతరం ఆనవాయితీ ప్రకారం వారి ఇంటి ఆవరణలో శుభ్రం చేసి ఎర్రమట్టితో అలికి, అందమైన ముగ్గులు




వేస్తారు మధ్యలో ఈ బొడ్డెమ్మను పెట్టి, వివిధ రకాల పూలతో అలంకరించి, కన్నెపిల్లలు బాలికలు చుట్టూ తిరుగుతూ 'బొడ్డెమ్మ బొడ్డెమ్మా కోల్- బిడ్డాలెందరూ కోల్' అంటూ కోలాటం ఆడుతారు. చివరలో 'నిద్రపో బొడ్డెమ్మ నిద్ర పోవమ్మా. నిద్రాకు నూరేళ్లు-నీకు వేయ్యేళ్లు. నిను గన్న తల్లికీ నిండా నూరేళ్లు' అంటూ పాటలు పాడిన తర్వాత బొడ్డెమ్మను చాలా జాగ్రత్తగా తీసి దేవుడి ముందు పెడతారు. ఇలా 9 రోజుల పాటు ఆట పాటలతో ఆడిన తర్వాత అందరూ కలిసి చెరువు దగ్గరికి తీసుకువెళ్తారు. అక్కడ చెక్కపీట మీద నుంచి బొడ్డెమ్మను తీసి నీటిలో నిమజ్జనం గావిస్తారు. 'పోయి రా బొడ్డెమ్మ పోయి రావమ్మా' అంటూ బొడ్డెమ్మను నీటిలో వదులుతారు. అంతకుముందు మిగిలిపోయిన పూలు ఉంటే వాటిని కూడా చెరువు నీటిలో నిమజ్జనం చేస్తారు

## సమాజానికి సేవ చేయడంలోనే ఆనందం ఉంది..

### కుటుంబ వ్యవస్థ కాపాడడంలో మహిళా పాత్ర అమోఘం..

### నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, పాలాది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొత్తపేటలో చీరల పంపిణీ



కేశంపేట్(**నేటి శుభోదయ**): సమాజానికి సేవ చేయడంలోనే ఆనందం ఉందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల పరిధిలో కొత్తపేట గ్రామంలో గ్రామ వాసి పాలది శ్రీనివాస్ కేశంపేట బీజేవైఎం మండల పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళ మూర్తులకు దసరా దీపావళి శుభ సందర్భంగా చీరల కిట్లను బహుమతిగా ఇవ్వడం జరిగింది. పాలది శ్రీనివాస్ చేపట్టిన ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు అందే బాబయ్య వీరితో పాటు దయానంద సరస్వతి యోగేశ్వర్ స్వామి పాల్గొని మార్గదర్శనం చేశారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పాలది శ్రీనివాస్ 12 సంవత్సరాలు అమెరికాలో ఉండి తన స్వగ్రామానికి ఏదైనా సేవ చేయాలనే సంకల్పంతో అదే లక్ష్యంగా పెట్టుకొని కొత్తపేట గ్రామములో నివాసం ఉంటూ దసరా దీపావళి సందర్భంగా కొత్తపేట గ్రామం మహిళామూర్తులకు తనవంతుగా చీరకిట్లను బహుకరించడం జరిగింది. సమాజ సేవ చెయ్యటములో ఆనందం ఉందని, ప్రతి ఒక్కరు ఏదో రూపములో సమాజములో అణగారిన ప్రజలకు చేయూత అందించాలి అని అన్నారు. పాలది శ్రీనివాస్ విద్య వంతుడుగా తన బాధ్యత గా అనేక సేవ కార్యక్రమం లు అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మండల బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి కమ్యూనిస్టు పార్టీ లో చేరికలు



రాథోడ్(**నేటి శుభోదయ**): మధిర , సెప్టెంబర్ 30 :- మధిర మండల పరిధిలోని ఖమ్మంపాడు గ్రామంలో అధికార పార్టీ కాంగ్రెస్ నుండి పలు కుటుంబాలు సిపిఎం పార్టీలో సోమవారం చేరారు. ఖమ్మంపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైకుంఠపూ వెంకటేశ్వరరావు సామినేని కృష్ణయ్య , బంక ఏసుమణీ (మాజీ ఎంపిటిసి) షేక్ సైదులు భాష, షేక్ సైదులు మరియు ఇతరులు కలసి సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు సమక్షంలో సిపిఎం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండవలతో స్వాగతం తెలియజేశారు. ఈ సందర్భంగా పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. పాలకవర్గ పార్టీలు చెబుతున్న మాయమాటలు నమ్మి ప్రజలు విసుకు చెందుతున్నారని నిత్యం పేద ప్రజల కోసం నిజాయితీగా పనిచేసే కమ్యూనిస్టులకు ఆదరణ పెరుగుతుందని అన్నారు. నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేయడం కోసం కాంగ్రెస్ పార్టీ నుండి ప్రజలు సిపిఎం పార్టీలో చేరడాన్ని తమ స్వాగతిస్తున్నామని తెలియజేశారు. సిపిఎం ఆధ్వర్యంలో రైతులందరికీ షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని, ఇల్లు లేని పేదలందరికీ ఇల్లు మంజూరు చేయాలని, ఉద్యోగం లేని నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మధిర మండల కార్యదర్శి మంద సైదులు మద్దాల ప్రభాకర్ బాజినేని వెంకట నరసయ్య షేక్ ఖాసిం సాహెబ్ వడిత్య లాలు, ఎస్ కే సైదులు షేక్ రహీం కంచం కృష్ణ తేజ వజ్రమ్మ లాల్ సాహెబ్ దొండపాటి వెంకటరామయ్య అంగడాల అమరయ్య మరియు ఇతరులు పాల్గొన్నారు.

## పుప్పాలగూడ ప్రాథమిక పారశాల వివిధ అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తము లక్ష ఆర్ధిక సహాయం అందజేసిన

### గీతాంజలి వేదిక స్కూల్ ఎండి జయ కిరణ్




గండిపేట (**నేటి శుభోదయ**): కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) లో భాగంగా ఒక లక్ష రూపాయలను పుప్పాలగూడ ప్రాథమిక పాఠశాల వివిధ అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తము అందిస్తానని ముందుకు వచ్చిన మణికొండ మున్సిపాలిటీ లోని గీతాంజలి వేదిక స్కూల్ ఎండి జయ కిరణ్ ఈ చెక్కును ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగ్యా నాయక్ గారికి మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ సమక్షంలో అందజేసిన గీతాంజలి వేదిక స్కూల్ ప్రిన్సిపాల్ సోనియా నాగ్పాల్, ఈ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, పురుషోత్తం, కోఆప్షన్ సభ్యులు అహ్మద్ షా ఖాన్, నాయకులు కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఇకముందు కూడా ప్రత్యేక సిఎస్ఆర్ నిధులలో భాగంగా తమ వంతు సహాయాన్ని అందజేస్తామని గీతాంజలి వేదిక స్కూల్ ఎండి జయ కిరణ్ తెలియజేశారు.

## మౌలిక వసతులు లేని హెచ్ పి జాఫర్ పెట్రోల్ బంక్ ను సీజ్ చేయాలి

### బిఎంపీ పార్లమెంట్ ఇంచార్జ్ గడ్డం విజయ్ డిమాండ్ .




నాగర్ కర్నూల్ (**నేటి శుభోదయ**): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఉన్న హెచ్‌పి పెట్రోల్ అయిన జాపర్ పెట్రోల్ బంక్ దగ్గరకు బిఎంపి నాయకులు వెళ్ళి పెట్రోల్ పోసుకొని కారుకు గాలి అడుగగా అక్కడున్న సిబ్బంది గాలి మిషన్ పనిచేయడం లేదని చెప్పడంతో బిఎంపి పార్లమెంట్ ఇంచార్జ్ గడ్డం విజయ్ సందర్శిస్తూ బంక్ లోని ఉండాల్సిన కనీస మౌళిక సదుపాయాలు ఉన్నాయా అని బంక్ మేనేజర్ ను అడిగి తెలుసుకుని ఈ సందర్భంగా గడ్డం విజయ్ మాట్లాడుతూ మౌళిక సదుపాయాలై గాలీ ఎలక్ట్రానిక్ మిషన్ ఉంది కాని అదిపనిచేయడంలేదని,ఆఫీస్ బోర్డుపై డీలర్ యొక్క పేరు లేకుండా నెంబర్ మాత్రమే కాని నెంబర్ కు పోన్ చేస్తే ఎలాంటి స్పందన లేదని,పెట్రోల్,డీజిల్ క్వాలిటీనీ చూసె మిషన్ లేదని,స్టాక్ బోర్డు పై ఎలాంటి పెట్రోల్, డీజిల్ ధరలు కాని రాయలేదని,వినియోగ దారులకు బిల్లులు కూడా ఇవ్వడం లేదని,మంచి నీటి సౌకర్యం ఉన్నా కాని అపరిశుభ్రమైన టాయిలెట్లు ఉన్నాయని,ఎవరైనా ప్రయాణికులు ప్రమాదానికి గురైతే ఉండాల్సిన ప్రథమ చికిత్స పెట్టె ఉన్నా కానీ నామ మాత్ర ఉంది కాని అందులో ఉండాల్సిన మెడిసిన్ సౌకర్యం లేదని,ఆపదలో ప్రయాణికులు పోన్ చేసుకోవడానికీ పోన్ సౌకర్యం లేదని కనీస మౌలిక వసతులు ఉన్నాయా అని ఎంక్వైరీ చేయాల్సిన చమురు సపరా అధికారుల పర్యవేక్షణ ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు.ఇలాంటి పరిస్థితి జిల్లాలోని చాలా పెట్రోల్ బంక్ లలో జరుగుతుంధని వెంటనే సివిల్ సప్లయ్ అధికారులు చర్యలు తీసుకొని నిబంధనలు పాటించకుండా బంక్ లను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎంపి అసెంబ్లీ ఇంఛార్జి నరిగె నరెందర్, బిఎంఎం జిల్లా కన్వీనర్ కల్మూరి శేఖర్ లు పాల్గొన్నారు.

## చలో లేబర్ కమిషనర్ ఆఫీస్ ముట్టడి కి బయలుదేరిన భారీగా బయలుదేరిన సిఐటీయు నేతలు

రాజేంద్రనగర్(**నేటి శుభోదయ**): కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ మండలం మరియు కాటేదాన్ క్లస్టర్ సిఐటియు రాజేంద్రనగర్ మండలం భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు.. బచ్చులకూర స్వామి. కార్యదర్శి వెంకటయ్య.కాటేదాన్. శ్రీనివాస్. క్లస్టర్ కోశాధికారి భాస్కర్. అధ్యక్షతన చలో లేబర్ కమిషనర్ ఆఫీస్ ముట్టడి కి బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి అలీ దేవేందర్ . జాజాల రుద్రకుమార్, హాజరై వారు .టు వీలర్ మోటార్ సైకిల్. ఆటో. క్యాబ్.



ర్యాలీని కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతం స్వప్న థియేటర్ చౌరస్తా దగ్గర ఆయన జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంటాక్ట్ వర్కర్స్ నాన్ పర్మినెంట్ ఎంప్లాయిస్ అందరినీ పర్మినెంట్ చేయాలని అన్నారు.రాష్ట్రంలోని 73 షెడ్యూల్ ఎంప్లాయ్మెంట్ కనీస వేతనాల సమరించాలి పెరిగిన ధరల కనుగొనగా కనీస వేతనాలు ప్రతి రంగంలో పనిచేసే కార్మికుడికి 26వేల రూపాయలు నిర్ణయించాలి అన్నారు.కార్మిక చట్టాలు పరిశ్రమలలో



ఇతర అన్ని రంగాలలో అమలు చేయాలి పిఎఫ్ ఎస్ఐ భవనను గ్రాడివిటీ కార్మికులందరికీ వాసవి కల్పించాలి కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలో ఎనిమిది గంటల పని దినం అమలు కావట్లేదు 12 గంటల పని దినం చెల్లమని అవుతా ఉంది ప్రభుత్వ అధికారులు వీటిని వెంటనే విజిట్ చేసి ఎనిమిది గంటల పని దినం చేయాలి లేకపోతే ఆందోళన పోరాటాలకు మనం అందరం సిద్ధం కావాలి కార్మికుల చేత అదనపు పనికి అదనపు వేతనం చట్టం ప్రకారం డబ్బులు ఇవ్వాలి మహిళా కార్మికులకు రెస్ట్ రూములు పసిపిల్లలకు క్రేజ్ సౌకర్యం కల్పించాలి అన్నారు.లైంగిక వేధింపులు కార్మికుల లో అనేక రంగాల్లో జరుగుతుంది వాటిని అరికట్టాలి వలస కార్మికులకు 1979 అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టాన్ని ఈ రాజేంద్రనగర్ మండల పరిధిలో ఉన్నటువంటి అనేక పరిశ్రమలు మరియు ఇతర కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ పరిధిలో అమలు చేయట్లేదు వెంటనే ఆ చట్టాన్ని అమలు చేయాలి కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చినటువంటి నాలుగు లేబర్ కోడ్స్ లను ఉపసంహరించుకోవాలి వాటి స్థానంలో గతంలో ఉన్నటువంటి 44 కార్మిక చట్టాలను కొనసాగించాలి అని ఈనెల 30న చలో లేబర్ కమిషనర్ ఆఫీస్ కోసం మనమందరం ఇప్పుడు ఈ ర్యాలీని ఇక్కడి నుండి ఆర్టీసీ క్రాస్ రోడ్ లేబర్ కమిషన్ ఆఫీస్ వరకు క్రమశిక్షణతో వెళ్లాలి మున్సిపాలిటీ . ట్రాన్స్పోర్ట్. భవన నిర్మాణ. వలస కార్మికులను. డంపింగ్ యార్డ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి కొత్తగా ఏర్పడినటువంటి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చినటువంటి వాగ్దానాలను వెంటనే అమలు చేయాలి ఇప్పటికీ దాదాపు సంవత్సరకాలం కావస్తోంది కాబట్టి ఇప్పటివరకు అప్పుడు ఇప్పుడు అనే కాలయాపన చేశారు మీరు వెంటనే పరిష్కారం చేయకపోతే ఈ కమిషనర్ ఆఫీస్ ముట్టడే కాదు రాబోయే రోజుల్లో అనేక ఉద్యమాలకు సిద్ధం అవుతుంది. సిఐటియు కార్మికులందరూ ఎప్పటికప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తమ విధులు నిర్వహించుకుంటూ ఎప్పటికప్పుడు హక్కుల సాధన కోసం ఉద్యమానికి సిద్ధం కావాలని వారు. డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో.. సిఐటియు రాజేంద్రనగర్ మండల నాయకులు ముజుబ్ ఖాన్. తోఫిక్. నరేష్. అక్రమ్. శివ .తిరుమలేష్. వెంకట్ రెడ్డి. హైమావతి. యాదమ్మ. మల్లేష్. ప్రవీణ్. సచిన్. శ్రీనివాస్. వీరితోపాటు 140 మంది పైచిలుకు కార్మికులు ఈ మహా ధర్నాకు బయలుదేరడం జరిగింది.

## జర్నలిస్టు ఇండ్ల దరఖాస్తు పత్రాలు ఆవిష్కరిస్తున్న రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి

### టీయుడబ్ల్యూజే(ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి జర్నలిస్టు ఇండ్ల స్థలాల దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం.



రంగారెడ్డి జిల్లా (**నేటి శుభోదయ**): జర్నలిస్టుల సంక్షేమమమే ధ్యేయంగా టీయుడబ్ల్యూజే(ఐ జెయు) పని చేస్తుందని రాష్ట్ర కార్యదర్శి , రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో సోమవారం టియుడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జర్నలిస్టు ఇంటి స్థలాల దరఖాస్తు పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం గత పది సంవత్సరాలుగా యూనియన్ అనేక



పోరాటాలు చేసిందని అన్నారు. ప్రస్తుతం ఇండ్ల స్థలాల కోసం చేపడుతున్నటువంటి విలేకరుల వివరాల సేకరణ అనంతరం నియోజకవర్గాల వారీగా లిస్టులను తయారుచేసి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి అందజేస్తామని స్పష్టం చేశారు. ఆయన నుంచి ప్రభుత్వానికి నివేదిక అందజేసేందుకు రాష్ట్ర యూనియన్ నాయకులు కృషి చేస్తున్నారని తెలిపారు. సంఘాల కతీతంగా నియోజకవర్గంలో పనిచేస్తున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టుల వివరాలను సేకరించాలని కోరారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లు అసలు ఎవరు కొసరు ఎవరు అనేది తేల్చాల్సిన బాధ్యత మనపైనే ఉందన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే అర్హులైన జర్నలిస్టులను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఇంటి స్థలాలతో పాటు ఆరోగ్య భీమా కల్పన తదితర అంశాలపై పెద్ద ఏత్తున కసరత్తు జరుగుతుందని అన్నారు .త్వరలో జిల్లా కేంద్రంగా రాష్ట్ర స్థాయి పాత్రికేయుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి మన సమస్యలు పరిష్కరించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. ఆత్మీయ సమ్మేళనం విజయ వంతం చేయవలసిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా టియుడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షుడు కటకం సుభాష్, కోశాధికారి సంరెడ్డి శశి పాల్ రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, సోలిపురం రజనీకాంత్ రెడ్డి, వర్దెల్లి దశరథ, రచ్చ శేఖర్, శ్యాం ప్రసాద్, జంగయ్య, చెప్పల శ్రీనివాస్, మేకల రవీందర్ రెడ్డి, చెరుకు వెంకట్ స్వామి గౌడ్, మధు, రమేష్, శ్రీనివాసరావు, రాజు, మహేష్, మట్ట అశోక్ గౌడ్, రాజేంద్ర నగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, సూర్య నారాయణ, ప్రేమ్ ,చందు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ ధాన్యం పక్కదారిపై మంత్రి "తుమ్మల"కన్నెర్ర



ఖమ్మం **(నేటి శుభోదయ):** ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ కు ఆదేశం అలసత్వం వహించిన అధికారులు... ఇష్టారాజ్యంగా వ్యవహరించిన మిల్లర్లపై ఎంక్వయిరీ క్రిమినల్ కేసులు నమోదు,కఠిన చర్యలకు మంత్రి తుమ్మల గ్రీన్ సిగ్నల్ జిల్లాలో సీఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టడంపై వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కన్నెర్ర చేశారు. అధికారుల అలసత్వం మిల్లర్లు ఇష్టారాజ్యంతో కోట్లాది రూపాయల ధాన్యం అక్రమార్కుల చేతిలో కి వెళ్లడం పై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ కు మంత్రి తుమ్మల స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో అక్రమంగా ధాన్యం తరలింపు పై సమగ్ర దర్యాప్తు చేపట్టాలన్నారు. ధాన్యం పక్కదారి పట్టడానికి కారకులను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఈ వ్యవహారంపై ప్రత్యేక అధికారులతో లోతైన విచారణ చేపట్టి తక్షణమే ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని జిల్లా కలెక్టర్ ను మంత్రి ఆదేశించారు. జిల్లాలో కొందరు అధికారుల నిర్లక్ష్యం కారణంగా మిల్లర్లు అక్రమాలకు పాల్పడ్డారని దీనిలో బాధ్యులైన ఏ ఒక్కరిని వదిలే ప్రసక్తే లేదన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అక్రమాలకు పాల్పడిన రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృత్తం కాకుండా నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. బాధ్యతారహిత్యంగా వ్యవహరిస్తే ఎవరిని ఉపేక్షించవద్దన్నారు. పారదర్శక పాలనకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని, దుర్వినియోగానికి పాల్పడిన వారికి శిక్ష తప్పదన్నారు. ధాన్యం అక్రమ రవాణాపై ప్రత్యేక విచారణ జరిపి, బాధ్యులపై క్రిమినల్ నమోదు చేయాలన్నారు. అక్రమార్కులను కఠినంగా శిక్షించాలని మంత్రి తుమ్మల కలెక్టర్ ను ఆదేశించారు.


## అక్టోబర్ 1వ తేదీన జరిగే పెన్షన్ల పంపిణీలో రంపచోడవరం నియోజకవర్గ పరిధిలో ఉన్న కూటమి పార్టీల నాయకులందరూ పాల్గొనగలరనాలి



### రంపచోడవరం నియోజకవర్గ శాసనసభ్యురాలు మిరియాల శిరీషాదేవి

వి.ఆర్.పురం ప్రతినిధి (నేటి శుభోదయ)సెప్టెంబర్ 30:- అక్టోబర్ 1వ తేదీన జరిగే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు అందరూ సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొనాలని రంపచోడవరం నియోజకవర్గ శాసనసభ్యురాలు మిరియాల శిరీషా దేవి,కార్యకర్తలకు,నాయకులకు,పిలుపు నిచ్చారు.సోమవారం క్యాంపు కార్యాలయం ప్రెస్ నోట్ విడుదల చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,గ్రామ,మండల,టౌన్ పార్టీ అధ్యక్షులు, డివిజన్,వార్డు, అధ్యక్షులు, క్లస్టర్,యూనిట్, బూత్,సెక్షన్ ఇన్‌చార్జులు,అబ్జర్వర్ ఇతర అన్నీ పార్టీ పదవుల్లో ఉన్న నాయకులు ఆయా సచివాలయం పరిధిలో ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోని అన్నీ ఏరియాలలో కవర్ అయ్యే విధంగా,లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేయాలని కోరారు. ఇది మంచి ప్రభుత్వం,మన ప్రభుత్వం,అని చెప్పాలని అన్నారు.

## వి.ఆర్.పురం సబ్ ఇన్స్పెక్టర్ కలిసిన తెలుగుదేశంపార్టీ నాయకులు



వి.ఆర్.పురం ప్రతినిధి(నేటి శుభోదయ)సెప్టెంబర్ 30:-నూతనంగా వరరామచంద్రపురం,పోలీస్ స్టేషన్ కు, సబ్ ఇన్స్పెక్టర్ గా!ఎం సంతోష్ కుమార్,భాద్యతలు స్వీకరించారు. తెలుగుదేశం పార్టీ,నాయకులు సోమవారం,మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.సబ్ ఇన్స్పెక్టర్ ఎం సంతోష్ కుమార్,వారిని ఇక్కడ పరిస్థితులు,అడిగి తెలుసుకున్నారు.

## గీతంజలి స్కూలో బతుకమ్మ సంబరాలు



దమ్మపేట **(నేటి శుభోదయ):** స్థానిక గీతంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు అక్టోబర్ 3వ తారీకు నుంచి విద్యార్థులు కు దసరా సెలవలు నేపథ్యం లో గీతంజలి స్కూల్ నందు సోమవారం ప్రిన్సిపాల్ మెడిది వెంకట రత్నం ముందుగా విద్యార్థులకు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు,విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులు ధరించి పువ్వులతో బతుకమ్మ ల ను అలంకరించి ,బతుకమ్మ -బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ నృత్యాల తో అలరించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ ఉపాధ్యాయని లు విద్యార్థులు పాల్గొన్నారు.

## యూరో కిడ్స్ "దానోత్సవం"లో పాల్గొన్న కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి

### పలు అనాధాశ్రమాలకు పుస్తకాలు, నిత్యవసర సరుకుల పంపిణీ చేసిన యూరోపిడ్స్ యాజమాన్యం



బోడుప్పల్ **(నేటి శుభోదయ):** మున్సిపల్ కార్పొరేషన్ ఐదవ డివిజన్ పరిధిలో యూరో కిడ్స్ పాఠశాలలో ప్రిన్సిపల్ దీపం గోయల్ ఆధ్వర్యంలో "దాన ఉత్సవ్" కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులను విద్యార్థి తల్లిదండ్రులను భాగస్వామ్యం చేస్తూ పలు అనాధాశ్రమాలకు పుస్తకాలు సరుకులు మొదలైనవి దానం చేయడమే ముఖ్య ఉద్దేశంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ శ్రీ సింగిరెడ్డి పద్మారెడ్డిగారు పాల్గొని లాలన అనాధాశ్రమం విద్యార్థులకు నిత్యవసర సామాగ్రి, పుస్తకాలు,తదితర వస్తువులను అనాధ ఆశ్రమ విద్యార్థులకు అందించారు.విద్యార్థులకు చిన్ననాటి నుండి ఇతరులకు సహాయం చేయడాన్ని నేర్పిస్తూ, ఉన్నత విలువలను పెంపొందిస్తున్నందుకు యూరో కిడ్స్ యాజమాన్యాన్ని అభినందిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో యూరోకిడ్స్ స్కూల్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, లాలన ఆర్గనైజేషన్ అనాధాశ్రమం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి డోకూరు ప్రభాకర్ రెడ్డి ఆర్థిక సాయం



**(నేటి శుభోదయ):** రంగారెడ్డి తలకొండపల్లి మండలం అంతారం గ్రామానికి చెందిన కావలి లాలమ్మ అనే వ్యక్తి మొన్న మరణించడం జరిగింది. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతురాలి పట్ల సానుభూతి తెలుపుతూ ఆర్థిక సాయం గా 3000/- రూపాయలు గ్రామ నాయకుల ద్వారా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాములు, నాగేష్, మహేష్, ప్రసాద్ యాదగిరి,ఇంద్రకంటి సాయిలు, శ్రీను,కుమార్,శీను రవి,శ్రీకాంత్ ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

# పేద ప్రజలకు వందేళ్లుగా ఎర్ర జెండానే భరోసా

- కొత్తగూడెం నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసుకుందాం
- గ్రామాల్లో కనీస మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- పాల్వంచ మండలంలో సిపిఐకి తిరుగులేదు
- ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ ఏకైక అజెండా- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా
- ఉమ్మడి ఉల్వనూర్ పంచాయతీ నుంచి 100కుటుంబాలు సిపిఐలో చేరిక



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్ (నేటి శుభోదయ) సెప్టెంబర్ 30: కార్మికులకు, కర్షకులకు, పేదవర్గాల ఎర్ర జెండానే భరోసాగా నిలుస్తోందని, వందేళ్లుగా ప్రజలపక్షం వహిస్తూ బలమైన రాజకీయ శక్తిగా సిపిఐ నిలబడిందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పునరుద్ఘాటించారు. మండల పరిధిలోని ఉమ్మడి ఉల్వనూర్ గ్రామపంచాయతి పరిధిలోని ఉల్వనూర్ ఎస్సీ కాలనీ, నరసింహసాగర్ ప్రాంతాలలో సోమవారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశం సందర్భంగా ఉల్వనూర్ ఎస్సీ కాలనీ శెట్టి ప్రసాద్, అమృతారావు, మెరుగు రాయలమ్మ, సుగుణ, నరసింహసాగర్ వజ్జా వాసు కాలం ఎర్రయ్య నరసింహారావు రమణమ్మ కోరం లక్ష్మి తదితరుల నేతృత్వంలో వివిధ గ్రామాల నుంచి 100 కుటుంబాలు కూనంనేని, సాబీర్ పాషా సమక్షంలో సిపిఐలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ గడిచిన తొమ్మిది నెలల కాలంలో



మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. నియోజకవర్గ సమగ్రాభివృద్ధి లక్ష్యంతో అహర్నిశలు శ్రమిస్తున్నామన్నారు. ప్రజలు సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి శాశ్వత పరిష్కారంకోసం కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రజల మౌలిక అవసరాలైన త్రాగు నీరు, అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ సౌకర్యం, మెరుగైన ప్రభుత్వ వైద్యం కల్పించేందుకు ఇప్పటికే ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఇప్పటికే గెలుపుఫలాలు ప్రజల దరిచేర్చామని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామన్నారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు ప్రజాసంఘాల్లో బాధ్యతలు చేపట్టి పార్టీ విస్తరణకు కృషిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, డీ సుధాకర్, నాయకులు ఇట్టి వెంకట్రావు, మన్నెం వెంకన్న, శనగరపు శ్రీనివాస్ రావు, కోటి నాగేశ్వరరావు, వేములపల్లి శ్రీను, మాజీ ఎంపీటీసీ దారా శ్రీను, వైఎస్ గిరి, జకరయ్య, సత్యనారాయణ, అప్పారావు, లాల్ పాషా, ఆదినారాయణ, మాజీ ఎంపీటీసీ ఉంగ్రాతి రవి, కసీం, వీరాస్వామి, గురుమూర్తి, నారాయణ, మాజీ సర్పంచ్ కల్తీ రమేష్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలకు ఎనిమిది ట్యాంకులు నెయ్యి వచ్చింది నాలుగు ట్యాంకులు వాడేసారు...

- మరొక నెలలో ట్యాంకర్లు టెస్ట్ కు పంపారు జంతువులకు కల్తీ అయిందని రిపోర్టు వచ్చింది....
- గుజరాత్ లోని ఎన్డిడిబి ల్యాబ్ నివేదిక ఆధారంగా నెయ్యిలో కల్తీ జరిగింది.....
- లడ్డులు వాసనతో భక్తులు గగ్గోలు అధికారులకు ఫిర్యాదు.....
- జగన్ రాక్షస పాలనలో వ్యవస్థలన్నీ నాశనం...
- తిరుమల కొండపై సంప్రదాయాలను గౌరవించాలి...
- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్లరమేష్...



విజయవాడ**(నేటి శుభోదయ):** తిరుమల లడ్డు విషయంలో వైసీపీ నేతలు మరీ దిగజారి మాట్లాడుతున్నారని తిరుమల స్వామి లడ్లు తయారి కోసం ఎనిమిది ట్యాంకర్లు కల్తీ నెయ్యి వచ్చిందని. నాలుగు ట్యాంకర్లు నెయ్యి వాడేసారని. లడ్డు వాసన వస్తుందని భక్తులు ఫిర్యాదు మేరకు మరొక నాలుగు టాంకర్ లో వచ్చిన నెయ్యిని గుజరాత్ లోని ఎన్ డి డి బి ల్యాబ్ కు పంపి టెస్టు చేయగా ఆ నెయ్యిలో జంతువుల కొవ్వు కల్తీ అయినట్టు రిపోర్ట్ వచ్చిందని దీనిపై వైసీపీ నేతలు ఉక్కిరిబిక్కిరి అయ్యి ఇష్టం వచ్చినట్టు మాట్లాడటాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తీవ్రంగా ఖండించారు అమరావతిలో సోమవారం ఆయన విలేకరులతో తిరుమల లడ్డులో జంతువుల కొవ్వు కల్తీ చేసినట్లు నెయ్యి అని అందుకే లడ్డులు వాసన వస్తున్నాయని టిటిడి ల్యాబ్ లో నెయ్యిని టెస్ట్ చేశారని ఆ టెస్టు తో పాటు మరొక టెస్ట్ చేసేందుకు ఆ నాలుగు ట్యాంకుల్లో నెయ్యి శాంపిల్స్ ని తీసి గుజరాత్ కు టెస్ట్ కోసం పంపడం జరిగిందని ఆయన తెలిపారు టిటిడి ఈవో శ్యామలరావు బాధ్యత నిర్వహించిన తర్వాత వ్యవస్థలో లోపాలను సరిదిద్దారని స్వామి వారికి సమర్పించే అన్న ప్రసాదాలు లడ్డు ప్రసాదం భక్తులకు అందించే అన్న ప్రసాదాలు నాణ్యతను పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఈవో లోపాలను సరిదిద్దారని ఆయన తెలిపారు నాణ్యమైన నెయ్యిని వాడటం వల్ల తిరుపతి లడ్డులు క్వాలిటీ పెరిగిందని భక్తులు ఎంతో ఆనందంగా ఉన్నారని ఆయన తెలిపారు రాష్ట్రంలో జగన్ హయాంలో రాక్షస పాలనతో వ్యవస్థలన్నీ సర్వనాశనం చేసి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాడని తిరుమల లడ్డు విషయంలో వైసీపీ పరిస్థితి మరీ దిగజారి పోయిందని ఆయన విమర్శించారు కల్తీ లడ్డులు ఆరోపణలతో జగన్ ఉక్కిరిబిక్కిరి అవుతూ తిరుమల పర్యటనను ఆత్మ రక్షణకై వాయిదా వేసుకున్నారని ఆయన విమర్శించారు జగన్ తాను తికమక పడడమే కాకుండా అందర్నీ కన్ఫ్యూజ్ చేద్దామని అనుకున్నారని ఆయన విమర్శించారు జగన్ లాజిక్ మరిచి దేశం మతం మానవత్వం హిందూయిజం మంటూ తోచినంత చెప్పేశారని. తనకు కష్టం వచ్చినప్పుడు ప్రతిసారి దళితుల్ని వాడే జగన్ ఈసారి దళిత కార్డు వాడేసాడని ఆయన విమర్శించారు డిక్లరేషన్ సంతకం పెట్టలేక జగన్ తిరుమలకు వెళ్ళలేదని మతాల మధ్య విద్వేషాలు సృష్టించడానికి జగన్ ప్రయత్నిస్తున్నాడని ఆయన విమర్శించారు తిరుమల వెళ్ళకుండా జగన్ ను ఎక్కడ ఎవరు ఆపలేదని సనాతన ధర్మాన్ని ముందుకు తీసుకువెళ్లాలని డెకరేషన్ పై సంతకం పెట్టమని అడిగామని జగన్కు ఏ మాత్రం మతంపై విశ్వాసం లేదని ఆయన విమర్శించారు తిరుమల కొండపై సంప్రదాయాలను గౌరవించిన విదేశీయులు కూడా డెకరేషన్ ఇచ్చి శ్రీవారిని దర్శించుకుంటున్నారని ఆయన చెప్పారు జగన్ అసలుకు తిరుమల పర్యటన ఎందుకు పెట్టుకున్నారని ఎందుకు రద్దు చేసుకున్నారో ? ఎవ్వరికీ అర్థం కావడం లేదని ఆయన అన్నారు జగన్ పర్యటన హడావుడి చేసి నెయ్యి కల్తీ వివాదాన్ని డైవర్ట్ చేశారని అందరికీ తెలిసిందని ఆయన తెలిపారు ప్రతి ఒక్కరూ తిరుమలలో ఆచారాలను పాటించాల్సిన అవసరం ఉందన్నారు జగన్ ఎప్పుడూ సతీ సమేతంగా తిరుమలకు వెళ్లలేదని ఆయన విమర్శించారు తిరుమల శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించినప్పుడు కూడా జగన్ ఎక్కడా నిబంధనలు పాటించలేదని ఆయన విమర్శించారు తిరుమలలో డిక్లరేషన్ ఇవ్వడానికి ఏమిటని ఆయన ప్రశ్నించారు మతం అనేది విశ్వాసం నమ్మకం హిందూమతం గురించి జగన్ ప్రసనిస్తున్నారని ఆయన విమర్శించారు జగన్ పాలనలో ఐదేళ్లలో తిరుమల ప్రతిష్ట దిగదాచాడని ఆయన విమర్శించారు గతంలో దేవాలయాలపై దాడులు జరిగితే వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన విమర్శించారు చంద్రబాబుపై వైసీపీ నేతలు ఎంపీ విజయసాయిరెడ్డి మెరుగు నాగార్జున కొట్టు సత్యనారాయణలు విమర్శించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు చంద్రబాబుపై వైసీపీ నేతలు పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడటం మానుకోవాలని ఆయన తెలిపారు

## బీ ఆర్ ఎస్ పార్టీ నాయకుల పరామర్శ



ముత్తారం మండల ప్రతినిధి**(నేటి శుభోదయ):** ముత్తారం మండలం కాసర్లగడ్డ లో పరుపాటి వీరారెడ్డి. రవీందర్ రెడ్డి. దేవేందర్ రెడ్డి ల తల్లి పరుపాటి రాధమ్మ ఇటీవల మరణించగ వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వారి వెంట ముత్తారం మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పోతుపెద్ది కిషన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి,మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్, ముత్తారం గ్రామశాఖ పార్టీ అధ్యక్షులు అలువోజు రవీందర్,పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవి విరమణ

### 40 సంవత్సరాలుగా విధులు నిర్వహించిన మన్నే నర్సింగ్ రావు ముదిరాజ్ పదవీ విరమణ కార్యక్రమా



**(నేటి శుభోదయ):** రాజేంద్రనగర్ లోని నార్మ్ లో 40 సంవత్సరాలుగా విధులు నిర్వహించిన మన్నే నర్సింగ్ రావు ముదిరాజ్ పదవీ విరమణ కార్యక్రమాన్ని సోమవారం



కార్యాలయంలో నిర్వహించారు. కిస్మత్పూర్ ప్రాంతానికి చెందిన మన్నే నర్సింగ్ రావు ముదిరాజ్ అప్పర్ డివిజన్ క్లర్క్ గా బాధ్యతలు నిర్వహిస్తూ సోమవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా తోటి ఉద్యోగులు అధికారులు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు మన్నే నర్సింగ్ రావు ను ఘనంగా సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

## మూసి బాధితులకు అండగా ఉంటాం.....

### కేటీఆర్,సబితా ఇంద్రారెడ్డి.



రాజేంద్రనగర్ **(నేటి శుభోదయ):** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మూసి పరీవాహక ప్రాంతాల్లో బాధితులకు అండగా యువ నేత పి కార్తీక్ రెడ్డి నేతృత్వంలో కదం తొక్కిన బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు,సబితా ఇంద్రారెడ్డి ల నేతృత్వంలో,మాజీ



మంత్రులు గంగుల కమలాకర్, జగదీష్ రెడ్డి,చామకూర మల్లారెడ్డి, మహమూద్ అలీ, శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి,ఎంపీ వద్దిరాజు రవిచంద్ర,యువ నేత పట్లోళ్ల కార్తిక్ రెడ్డి తదితర ప్రముఖులతో కలిసి మూసీ బాధితులకు సంఘీభావం తెలిపారు బాధితులకు తమ పార్టీ కొండంత అండగా ఉంటుందని భరోసానిస్తూ, సంఘీభావం చెబుతూ కే.టీ.రామారావు నాయకత్వాన బీఆర్ఎస్ ప్రముఖులు మూసీ నది ఒడ్డున ఉన్న అత్తాపూర్,హైదర్ గూడ,కిషన్ బాగ్ లను సందర్శించారు ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం అత్తాపూర్ లోని పార్కులో పెద్ద సంఖ్యలో గుమిగూడిన బాధితులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వారి ఆత్మస్థైర్యాన్ని పెంపొందించారు ఈ బృందంలో కేటీఆర్ వెంట ఎమ్మెల్యేలు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కౌశిక్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు పట్నం నరేందర్ రెడ్డి, డాక్టర్ మెతుకు ఆనంద్,బీఆర్ఎస్ నాయకులు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ,పటోళ్ల కార్తీక్ రెడ్డి,బాల్క సుమన్,గెల్లు శ్రీనివాస్ యాదవ్, తదితరులు ఉన్నారు

## సామాన్యులపై పిడుగు.. పెరగనున్న బియ్యం ధరలు



పాలూరి వి.ఎ.వరప్రసాద్ **(నేటి శుభోదయ):** ఇప్పటికే నిత్యావసరాలు, ఆయిల్స్, పప్పుల ధరలు పెరగడంతో ఉక్కిరిబిక్కిరవుతున్న సామాన్యులపై మరో పిడుగు పడింది. ప్రస్తుతం సోనామసూరి, హెచ్ఎంటి, బీపీటీ తదితర సన్నబియ్యం రకాల ధర కిలో రూ.60-70 ఉంది. బాస్మతీయేతర బియ్యం ఎగుమతులపై నిషేధాన్ని ఎత్తేయడంతో బియ్యం రేట్లు భారీగా పెరగనున్నాయి. పారా బాయిల్డ్, బ్రౌన్ రైస్ పై ఎగుమతి సుంకాన్ని 20 నుంచి 10 శాతానికి తగ్గించడమూ ప్రభావం చూపనుంది.

## వి.ఆర్. పురం గ్రామానికి జీవన భృతి 4800 ఇవ్వాలి

### వైస్ ఎం.పి.పి భవాని - సర్పంచ్ సోడి నర్సమ్మ



వి.ఆర్. పురం,ప్రతినిధి (నేటి శుభోదయ) సెప్టెంబర్30:-వి.ఆర్.పురం,గ్రామానికి వరదలు వర్షాలుతో పనులు లేక చుట్టూ వరద ముంపులో ఉన్న మండల కేంద్రం,వి.ఆర్.పురం, గ్రామంతో పాటు వి.ఆర్,పురం బీ.సీ,కాలనీ,రేఖపల్లి,రాజుపేట, గొల్లగూడెం, గ్రామానికి కూడా ప్రకృతి విపత్తుల పరిహారం జీవన భృతి 4800/- రూపాయలు ఇవ్వాలని వైస్ ఎం.పి.పి, ముత్యాల భవాని వడ్డీగూడెం గ్రామ పంచాయితీ సర్పంచ్ సోడి నరసమ్మ, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.సోమవారం నాడు వారు ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. అన్ని గ్రామాల వారికి ఇటీవల జీవన భృతి క్రింద ప్రతి కుటుంభానికి 4800/- రూపాయలు ఇచ్చారని కానీ వి అర్ పురం మండల కేంద్రం వి అర్ పురం గ్రామం బీ.సీ కాలనీ కిమాత్రం అట్టి పరిహారం అందలేదని వారు అవేదనవ్యక్తం చేశారు.అందరితో పాటు వారు కూడా పేదలేనని రెక్కాడితే గానీ డొక్కాడని సగటు పేదలు,తుపాన్లు వరదలు వలన ఏపని లేక అనేక ఇబ్బందులు పడ్డారని వారికీ కూడా జీవన భృతి ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని వారిరువురూ కోరారు.తక్షణం కేంద్ర,రాష్ట్ర, ప్రభుత్వాలు స్పందించి అందరికీ ఇచ్చినట్లే ఈరెండు గ్రామాల బాధిత కుటుంబాలకు జీవన బృతి 4800/- మంజూరు చేసి పేద ప్రజలను ఆదుకోవాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## తెలుగు రాష్ట్రాల్లో సీబీఐ సోదాలు

### మొత్తం 170 మంది సైబర్ క్రిమినల్ కోసం గాలిస్తున్న సీబీఐ




విశాఖపట్నం జిల్లా**(నేటి శుభోదయ):** విశాఖలో పలుచోట్ల సోదాలు చేస్తున్న సీబీఐ సైబర్ క్రిమినల్స్ కోసం గాలింపు హైదరాబాద్, విశాఖపట్నంతో పాటు పూణే, అహ్మదాబాద్ల లోనూ సోదాలు హైదరాబాద్లో ఐదుగురు, విశాఖపట్నంలో 11 మంది సైబర్ క్రిమినల్స్ను అరెస్ట్ చేసినట్టు సమాచారం మొత్తం 170 మంది సైబర్ క్రిమినల్ కోసం గాలిస్తున్న సీబీఐ

## దసరా సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** అక్టోబర్ 4 నుంచి 20 వరకు స్పెషల్ బస్సులు ఏర్పాటు మొత్తం 6100 బస్సులు నడపాలని ప్రణాళిక

## గుంటూరు క్రైమ్...



పాలూరి వి.ఎ.వరప్రసాద్ **(నేటి శుభోదయ):** కన్న కూతురిని పెళ్లి చేసుకున్నవాడు అతని కుటుంబం చంపేశారు అంటూ మహిళ ఆవేదన...గుంటూరు స్పందన కార్యక్రమంలో శంకర లీల అనే మహిళ ఫిర్యాదు...తన కూతురు చదువుకుంటున్న సమయంలో బండారు ఆనంద్ అనే ఆటో డ్రైవర్ పరిచయం ఏర్పాటు చేసుకొని ప్రేమ పేరిట పెళ్లి చేసుకున్నాడనీ...తన కూతురు నిండు గర్భిణీ అని చూడకుండా కొట్టడంతో కోమాలోకి వెళ్లిపోయి చనిపోయిందన్న మహిళ... 2022 జులై నాలుగో తారీఖు కూతురు కనబడట్లేదని మిస్సింగ్ కేసు పెట్టడానికి నల్లపాడు పోలీస్ స్టేషన్ కి వెళ్ళామన్న తల్లి... అప్పటి నల్లపాడు పోలీసులు మేము పెట్టిన కేసు నీరుగారిచేటందుకు మా మీదే కేసు ఫైల్ చేసి బెదిరింపులకు దిగారని ఆవేదన... తన కూతురు చావులో ఐదుగురి హస్తం ఉందని ఇప్పటివరకు ఒక్కరినే మాత్రమే అరెస్టు చేసి కేసుని ముగిస్తున్నారని వెంటనే మిగతా నలుగురు కూడా అరెస్టు చెయ్యాలని బాధిత మహిళ తల్లి ఆందోళన... ఇప్పటికే గుంటూరు జిల్లా ఐజి కి మరియు ఆంధ్రప్రదేశ్ హెూంశాఖ మంత్రి అనితను కూడా కలిసి న్యాయం చేయాలని కోరామని నా కూతురికి చావుకి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని ఆమె మీడియా ముఖ్యంగా ఆవేదన వ్యక్తం చేసింది...

## ఆంధ్ర ప్రదేశ్ అవతరణ దినోత్సవంను నవంబరు 1వ తేదీగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఖరారు చేసింది



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి విడిపోయి 1953, అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం అవతరించగా 1956 నవంబర్ 1న హైదరాబాద్ రాష్ట్రం విలీనం కావడంతో ఆంధ్ర రాష్ట్రం కాస్తా ఆంధ్ర ప్రదేశ్ గా మారింది. దేశంలో తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందింది. భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేయాలన్న అమరజీవి పొట్టి శ్రీరాములు ఆలోచన నిజమైన రోజది. ఆ రోజునే ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవంగా జరుపుకుంటూ వచ్చారు. 2014 జూన్ 2న రాష్ట్రం విడిపోయిన తర్వాత చంద్రబాబు ప్రభుత్వం సంప్రదాయంగా వస్తున్న అవతరణ దినోత్సవానికి స్వస్తి పలికి, జూన్ 2న నవ నిర్మాణ దీక్షల పేరుతో కొట్ల రూపాయల ప్రజాధనాన్ని ధుర్వినియోగం చేసింది. ఇప్పుడు తెలంగాణ లేదు కాబట్టి పూర్వపు ఆంధ్రరాష్ట్ర అవతరణ అయిన అక్టోబర్ 1న జరుపుకోవాలనే ఒక వాదన ఉన్నప్పటికినీ మొదటి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన నవంబర్ 1న మాత్రమే అవతరణ దినోత్సవాన్ని జరపాలని గత ప్రభుత్వం నిర్ణయించి పాత సాంప్రదాయాన్నే పాటిస్తుంది. ఆంధ్రప్రదేశ్ నుండి విడిపోయి కొత్తగా ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఎలా మారుతుందని ఎక్కువ మంది అభిప్రాయం.

## దొంగను రిమాండ్ కి తరలించిన పోలీసులు

### దొరికిన సెల్ ఫోన్ల దొంగ

### రెండు రోజుల క్రితం పారాపురం గ్రామంలో ఐదు సెల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం దొంగతనం



విశాఖపట్నం జిల్లా**(నేటి శుభోదయ):** కొత్తూరు మండలం పారాపురం గ్రామంలో రెండు రోజుల క్రితం 5 మొబైల్ ఫోన్లు మరియు ఒక ద్విచ్రవాహనం దొంగతనం జరిగింది. వెంటనే కొత్తూరు పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదు చేయగా రెండు రోజుల్లోనే కొత్తూరు సీఐ చింతాడ ప్రసాద్ ఆదేశానుసారం ఎస్సై అహమ్మద్ మరియు సిబ్బంది ఎంతో చాకచక్యంతో ట్రేస్ చేసి దొంగను పట్టుకున్నారు. దొంగతనం చేసిన దొంగ మన్యం జిల్లాలో పాలకొండకు చెందిన తీగల మణి కుమార్ అనే వ్యక్తి. మణి కుమార్ ను అరెస్ట్ చేసి అతని దగ్గర నుంచి ద్విచక్ర వాహనం, 5 మొబైల్ ఫోన్లు స్వాధీన పరచుకొని అనంతరం కోర్ట్ లో హాజరుపరిచి రిమాండ్ కు తరలించడం జరిగిందని కొత్తూరు ఎస్సై ఎం.ఎ అహమ్మద్ తెలిపారు.

## ఎయిర్ ఫోర్స్ చీఫ్ గా ఏపీ సింగ్



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఎయిర్ చీఫ్ మార్షల్ వీఆర్ చౌదరి తర్వాత ఎయిర్ మార్షల్ ఏపీ సింగ్ కొత్త ఎయిర్ ఫోర్స్ చీఫ్ గా నేడు పదవీ బాధ్యతలు చేపట్టారు. అక్టోబరు 27, 1964న జన్మించిన సింగ్ 1984లో వైమానికదళంలో ప్రవేశించారు దాదాపు 40 ఏళ్లపాటు సేవలందించిన సమయంలో, అతను వివిధ కమాండ్, స్టాఫ్, ఇన్స్ట్రక్షనల్, దేశం తరపునా విదేశాల్లో పనిచేశారు.

### నూతనఎస్సై సంతోష్ కుమార్,ని కలిసిన తెలుగుదేశం

## సి.పి.ఎం, పార్టీ,వివేకానంద ప్రెస్ క్లబ్ బృందం






వి.ఆర్.పురం ప్రతినిధి(నేటి శుభోదయ)సెప్టెంబర్ 30:-వి.ఆర్.పురం,మండల నూతన ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన సంతోష్ కుమార్,ని మర్యాదపూర్వకంగా కలిసిన మండల తెలుగుదేశం పార్టీ సభ్యులు,సి.పి.ఎం,పార్టీ, బృందం, వివేకానంద ప్రెస్ క్లబ్ సభ్యులు, వారు వేరు,వేరుగా!సోమవారం కలిసి ఆయనకు పుష్ప గుచ్చం ఇచ్చి,శాలువాకప్పి అభినందనలు తెలిపారు.మీకు "మీ" పోలీసు సిబ్బందికి మాసహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని,వరదల సమయంలో స్థానిక పోలీసులు ప్రజలతో మమేకమై వారు విశిష్ట సేవలందించారని, గుర్తుచేశారు. పోలీసు సిబ్బంది,ఎప్పుడు ప్రజలతో మమేకమై ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు బొర్ర నరేష్ కుమార్,జడ్పీ.టి.సి, వాళ్ళ రంగారెడ్డి,మాజీ జడ్పీ.టీ.సి, ముత్యాల రామారావు,మాజీ మండల అధ్యక్షులు జంగాల మల్లికార్జునరావు,సీనియర్ నాయకులు బొర్రా నరసింహారావు, ముత్యాల చంద్రశేఖర రావు, సి.పి.ఎం,పార్టీ నాయకులు పూనెం సత్యనారాయణ,సోయం చినబాబు,పులి సంతోష్ కుమార్, పంకు సత్తిబాబు, కారం సుందరయ్య,కమ్మచ్చిచ్చు సత్యనారాయణ,సోడి.మల్లయ్య,చీరపు తాతబాబు రెడ్డి, వివేకానంద ప్రెస్ క్లబ్ సభ్యులు మసకపల్లి సత్తిబాబు,ఎక్కెల నాగేంద్రబాబు,దన్నాన రామారావు,గోలి వికాస్,కప్పల కృపారావు,బావి నాగేశ్వరరావు, గుటాల వెంకటేష్,కోట్ల నరేష్ కుమార్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.





## ఏపీలో మరికాసేపట్లో నామినేటెడ్ పోస్టుల రెండో జాబితా

### ఆశావాహులలో తీవ్ర ఉత్కంఠత



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఏపీలో నామినేటెడ్ పోస్టుల కోలాహలం నెలకొంది.ఇప్పటికే మొదటి జాబితాను విడుదల చేసిన కూటమి ప్రభుత్వం కాసేపట్లో రెండో జాబితాను విడుదల చేయనుంది. ఇందులో టీటీడీ ఛైర్మన్ తో పాటు పలు కీలక పదవులకు సంబంధించిన ఛైర్మన్ల పేర్లను ప్రకటించనుంది. ఈ జాబితాలో టీడీపీ,జనసేన, బీజేపీ నేతలకు ఏ నిష్పత్తి ఆధారంగా పదవులు దక్కుతాయో చూడాలి.

## జగనన్న కాలనీలో ఆర్చి పై ఉన్న పేరు తొలగింపు


### పాతపట్నంలో కూటమి ప్రభుత్వం విధ్వంసకాండ- రెడ్డి శాంతి



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి వందరోజుల పాలన ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయడంలో విఫలమైందని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డిశాంతి అన్నారు. సోమవారం ఆమె పాతపట్నం కేంద్రంలో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ఆయన అనుచరగళం అండదండలతో ప్రహరాజ పాలెంలో వైయస్సార్ జగనన్నకాలనీలో ఆర్చిపై ఉన్న జగనన్న పేరును కక్షపూరితంగా తొలగించారని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వఆస్తులు ధ్వంసం చేసిన వారికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు.



## ఏపీలో స్కూళ్లకు కీలక ఆదేశాలు




విశాఖపట్నం జిల్లా**(నేటి శుభోదయ):** ఏపీలో ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థుల అందరికీ అక్టోబర్ 14లోగా ఏపీ ఏ ఏ ర్ (ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) కార్డులు ఇవ్వాలని విద్యాశాఖ ఆదేశించింది..దీనిపై తల్లిదండ్రుల్లోనూ అవగాహన కల్పించాలని సూచించింది. ఈ కార్డులో విద్యార్థి పేరు, బర్త్ డే, ఫొటో, క్యూఆర్ కోడ్, 12 అంకెలతో గుర్తింపు నంబర్ ఉంటుంది. పిల్లల అకడమిక్ సమాచారం, ప్రోగ్రెస్ వివరాలన్నీ ఇందులో పూర్తిగా నిక్షిప్తమవుతాయి.

## పాతపట్నం శ్రీ నీలవేణి దుర్గ అమ్మవారి హుండీ ఆదాయం 2,48,773 రూపాయలు



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** పాతపట్నం నగర కేంద్రంలో వెలసిన ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం శ్రీ నీలవేణి దుర్గ అమ్మవారి ఆలయంలో సోమవారం ఉదయం హుండీ లెక్కింపు జరిగింది.గత 30 రోజులుకు గానూ అమ్మవారి హుండీ ఆదాయం 2,48,773 రూపాయలు సమకూరినట్లు దేవాలయ ఈఓ టీ. వాసుదేవ రావు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమం భక్తులు, శ్రీ వెంకటేశ్వర స్వామి సేవా సమితి సభ్యులు మధ్య జరిగింది. ఈ లెక్కింపు కార్యక్రమంలో శ్రీకాకుళం సహాయ కమీషనర్ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ రవికుమార్, రికార్డు అసిస్టెంట్ కోడి సుదర్శన్, ఆలయ అర్చకులు టి. రాజేష్, గానుగుల సంతోష్ కుమార్ కూడా పాల్గొన్నారు.



## ఏపీలో స్కిల్ సెన్సస్ కు మంగళగిరి నుంచే శ్రీకారం




విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఏపీలో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న స్కిల్ సెన్సస్ ప్రాజెక్టును మంగళగిరి నుంచి శ్రీకారం చుట్టారు. పైలట్ ప్రాజెక్టుగా మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంతో పాటు తుళ్లూరు మండలంలో స్కిల్ సెన్సస్ చేపట్టనున్నారు. 675 మంది ఎన్యుమరేటర్లు మంగళగిరి నియోజకవర్గంలో 1,35,914 గృహాలు, తుళ్లూరు మండలంలో 25,507 గృహాలు కలిపి మొత్తం 1,61,421 కుటుంబాల నుంచి వివరాలు సేకరించనున్నారు.

## జాతీయస్థాయి హాకీ కోచ్ గా సిక్కోలు వాసి



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** జాతీయ స్థాయి హాకీ పోటీల్లో పాల్గొననున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మహిళల జట్టు కోచ్ గా శ్రీకాకుళం జిల్లాకు చెందిన అల్లు అనిల్ కుమార్ ను నియమించినట్లు ఏపీ హాకీ సంఘ అధ్యక్షుడు బి.ఎం.చాణక్య రాజు ఆదివారం తెలిపారు. రాష్ట్రానికి హాకీ క్రీడలో మంచి పేరును తీసుకురావాలని కోరారు. జిల్లా వాసికి ఇటువంటి అరుదైన గౌరవం దక్కిందని జిల్లా హాకీ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు అప్పల నాయుడు, రమేశ్ అభినందించారు.

## సీనియర్ సిటిజన్లకు ఆయుష్మాన్ భారత్..

### నమోదుపై రాష్ట్రాలకు కేంద్రం కీలక ఆదేశాలు

### 70 ఏళ్లు, ఆపై వయసున్న వారికి ఆయుష్మాన్ భారత్

### పేర్లు నమోదుకోసం మొబైల్ యాప్, వెబ్ పోర్టల్

### మిగతా ఆరోగ్య బీమా పథకాల లబ్దిదారులకు వర్తింపు




విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన ఆయుష్మాన్ భారత్ పథకం. పేదలకు ఆరోగ్య బీమాను అందజేస్తోంది ఈ పథకం కింద రూ.5 లక్షల వరకు వైద్య చికిత్సకు సాయం అందుతుంది. అయితే, తాజాగా, ఈ పథకాన్ని 70 ఏళ్లు నిండిన సీనియర్లకు వర్తింపజేయాలని కేంద్ర క్యాబినెట్ ఇటీవల నిర్ణయించింది. ఈ క్రమంలో పథకంలో చేరే లబ్దిదారులు పేర్లను నమోదు కోసం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఆరోగ్య శాఖ లేఖ రాసింది. ఈ పథకంతో ప్రయోజనం పొందాలనుకునే సీనియర్ సిటిజన్ల నమోదుకు ఆయుష్మాన్ మొబైల్ యాప్(Ayushman), వెబ్సైట్లో . (Beneficiary.nha.gov.in) ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసినట్లు లేఖలో పేర్కొంది

## రైల్వేలో 14,298 ఉద్యోగాలు




విశాఖపట్నం జిల్లా**(నేటి శుభోదయ):** 9,144 టెక్నీషియన్ పోస్టులకు మార్చిలో నోటిఫికేషన్ ఇవ్వగా, తాజాగా వాటిని పెంచింది. 40 కేటగిరీల్లో 14,298 ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు ప్రకటించింది. అక్టోబర్ 2 నుంచి 16 వరకు అప్లై చేసుకోవచ్చంది. గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి ఎడిట్ ఆప్షన్ ఇస్తామని, కొత్త పోస్టులకూ అప్లై చేసుకోవచ్చని రైల్వే శాఖ పేర్కొంది.

## ఏపీలో నూతన లిక్కర్ పాలసీపై నేడో రేపో నోటిఫికేషన్

### అక్టోబర్ 10-11 నాటికి లైసెన్సుల ప్రక్రియ పూర్తవనుంది.



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఏపీలో మద్యం వ్యాపారాన్ని ప్రైవేటుకు అప్పగించేందుకు వీలుగా 'ఏపీ రెగ్యులరేషన్ ఆఫ్ ట్రేడ్ ఇన్ ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్' చట్టానికి ప్రభుత్వం సవరణలు చేసింది. ఈ ఆర్డినెన్సు్ను గవర్నర్ జస్టిస్ నజీర్ ఆమోదించారు. న్యాయశాఖ ఇవాళ ఉదయం గెజిట్ నోటిఫికేషన్ ప్రచురించనుంది. నూతన మద్యం పాలసీ విధివిధానాలతో నేడు సాయంత్రం లేదా రేపు ఉదయం ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులివ్వనుంది. అక్టోబర్ 10-11 నాటికి లైసెన్సుల ప్రక్రియ పూర్తవనుంది.

## 2025 ఫిబ్రవరి నెలలో భూమ్మీదకి రానున్న సునీత విలియమ్స్

### అంతరిక్ష కేంద్రానికి విజయవంతంగా చేరుకున్న స్పేస్ ఎక్స్ క్రూ-9

విశాఖపట్నం జిల్లా**(నేటి శుభోదయ):** గత కొన్ని నెలలుగా అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్ ను తిరిగి భూమి పైకి తిరిగి తీసుకొచ్చేందుకు నాసా ప్రయత్నాలు సఫలం అవుతున్నాయి. నాసా, స్పేస్ఎక్స్ చేపట్టిన క్రూ-9 మిషన్ ను శనివారం రాత్రి ఫ్లోరిడాలోని కేప్ కెనావెరల్ స్పేస్ ఫోర్స్ స్టేషన్ నుంచి లాంచ్ చేశారు. కొన్ని గంటల తరువాత సోమవారం తెల్లవారుజామున స్పేస్ఎ క్స్ క్రూ-9 విజయవంతంగా అంతరిక్ష కేంద్రానికి చేరుకుంది. ఈ మిషన్ లో నాసాకు చెందిన వ్యోమగామి నిక్ హేగ్, రష్యన్ కాస్మోనాట్ అలెగ్జాండర్ గోర్బునోవ్ వెళ్లారు. అంతరిక్ష కేంద్రానికి చేరుకోగానే వారికి సునీత విలియమ్స్, విల్మోర్ స్వాగతం పలికారు. స్పేస్ఎక్స్ క్రూ-9 మిషన్ లో ప్రస్తుతం అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న నిక్ హేగ్, అలెగ్జాండర్ గోర్బునోవ్ తో పాటు సునీత, విల్మోర్ వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలలో భూమికి తిరిగి చేరుకునే అవకాశం ఉంది. క్రూ-9 మిషన్ను ఈనెల 26నే ప్రయోగించాలని నాసా, స్పేస్ఎక్స్ భావించగా గల్ఫ్ ఆఫ్ మెక్సికో, ఫ్లోరిడా పశ్చిమ తీరంలో ప్రతికూలవాతావరణ పరిస్థితుల కారణంగా మిషన్ ప్రయోగం వాయిదా పడింది. తిరిగి శనివారం సాయంత్రం క్రూ-9 మిషన్ ను ప్రయోగించారు. ఇదిలాఉంటే 2024 జూన్ నెలలో అంతరిక్ష కేంద్రానికి బోయింగ్ స్టార్లైనర్ ద్వారా వెళ్లిన సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ అందులో తలెత్తిన సాంకేతిక లోపాల కారణంగా అక్కడే చిక్కుకుపోయారు. అయితే, వారిద్దరినీ భూమి పైకి తీసుకొచ్చేందుకు నాసా ప్రయత్నాలు ప్రారంభించింది. వ్యోమగాములను స్టార్ లైనర్ పైకి తీసుకురావడం చాలా ప్రమాదకరమని నాసా నిర్ధారించింది. అంతరిక్ష నౌక సెప్టెంబర్లో భూమికి తిరిగి చేరుకుంది. అంతరిక్ష కేంద్రంలో చిక్కుకున్న సునీత విలియమ్స్ , విల్మోర్ ను భూమిపైకి తీసుకొచ్చేందుకు స్పేస్ ఎక్స్ యొక్క క్రూ-9 మిషన్ ను నాసా ప్రయోగించింది.



## మిథున్ చక్రవర్తికి దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు..



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ) దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుకు మిథున్ చక్రవర్తి ఎంపికైనట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ట్వీట్.. అక్టోబర్ 8న దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు అందుకోనున్న మిథున్ చక్రవర్తి.. నటుడు, నిర్మాతగా విశేష సేవలు అందించిన మిథున్ చక్రవర్తి.. బాలీవుడ్‌లో ఒకే ఏడాది 19 చిత్రాల్లో నటించి అరుదైన ఘనత సాధించిన మిథున్.. ఈ ఏడాది జనవరిలో పద్మభూషణ్ అందుకున్న మిథున్ చక్రవర్తి

## ఏపీలో గిరిజన గ్రామాలకు మంచి రోజులు



విశాఖపట్నం జిల్లా(నేటి శుభోదయ): ఎన్నో ఏళ్లుగా అసౌకర్యాలతో కొట్టుమిట్టాడుతున్న గిరిజన గ్రామాలకు మహర్దశ పట్టనుంది. గిరిజన రెవెన్యూ గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 'ప్రధానమంత్రి జన్ జాతీయ ఉన్నత్ గ్రామ్ అభియాన్' పథకాన్ని త్వరలో అమల్లోకి తేనుంది. ఈ పథకాన్ని వచ్చే నెలలో ప్రధాని మోడీ ప్రారంభిస్తారు. నవంబర్ నుంచి పనులు చేపట్టనున్నారు. ఈ పథకం కింద ఏపీలోని 18 జిల్లాల పరిధిలోని 878 గ్రామాలు ఎంపికయ్యాయి. ఈ పథకం ద్వారా గిరిజన ప్రాంతాల్లో 25 రకాల అభివృద్ధి పనులు జరుగుతాయి

## తిరుమల లడ్డూ వివాదంపై నేడు సుప్రీంకోర్టులో విచారణ



విశాఖపట్నం జిల్లా(నేటి శుభోదయ): తిరుమల శ్రీవారి లడ్డూ వివాదం పై దాఖలైన పిటిషన్ల ను సుప్రీంకోర్టు సోమవారం విచారించనుంది. లడ్డూ తయారీలో వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు కలిపారంటూ సీఎం చంద్రబాబు చేసిన ఆరోపణల పై వాస్తవాలు బయటపెట్టాలని ఇందుకోసం సుప్రీంకోర్టు పర్యవేక్షణలో కమిటీ వేయాలని, రిటైర్డ్ జడ్జితో దర్యాప్తు చేయించాలని బీజేపీ నేత సుబ్రహ్మణ్య స్వామి, వైవీ సుబ్బారెడ్డి పిటిషన్లు దాఖలు చేశారు.

## విశాఖలో సైబర్ నేరగాళ్లు అరెస్ట్

విశాఖలోని ఎండాడలో ఉంటున్న ఈ ఐదుగురు



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): విశాఖపట్నంలో ఐదుగురు సైబర్ నేరగాళ్లను సీబీఐ అరెస్టుచేసింది. ఢిల్లీలో నమోదైన ఓ కేసులో భాగంగా సీబీఐ వీరిని అరెస్టు చేసింది. విశాఖలోని ఎండాడలో ఉంటున్న ఈ ఐదుగురు ఒక కాల్ సెంటర్లో పనిచేస్తున్నారు. వీరంతా ఆన్లైన్లో మోసాలకు పాల్పడుతూ పలువురి నుంచి డబ్బు కాజేస్తున్నారని తెలిపారు. స్థానిక కోర్టులో హాజరు పరిచిన తరువాత, సీబీఐ తన కస్టడీలోకి తీసుకుంది.

## రాజ్యసభ రేసులో నాగబాబు




విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): ఏపీలో ముగ్గురు వైసీపీ రాజ్యసభ సభ్యులు తమ సభ్యత్వానికి రాజీనామా చేయడంతో త్వరలోనే ఉప ఎన్నికలు జరగనున్నాయి. కూటమికే ఈ స్థానాలు దక్కే అవకాశం ఉండటంతో ఒకటి జనసేనకు, రెండు టీడీపీకి వెళ్తాయనే ప్రచారం జరుగుతోంది. జనసేన తరుపున పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబును ఎంపిక చేసే చాన్స్ ఉందని సమాచారం. టీడీపీ నుంచి అశోక్ గజపతిరాజు,యనమల రామకృష్ణుడి పేర్లు గట్టిగా వినిపిస్తున్నాయి.

## టూత్‌పేస్ట్ రేపర్‌లలో మొసళ్ల పిల్లలు..

అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): ముంబై: టూత్‌పేస్ట్ కవర్‌లో మొసళ్ల పిల్లలను అక్రమంగా తరలించేందుకు ప్రయత్నించిన ఇద్దరు కుర్లా స్థానికులను కస్టమ్స్ అధికారులు అరెస్టు చేశారు. బ్యాంకాక్ నుంచి ముంబై ఎయిర్‌పోర్ట్ మీదుగా తరలిస్తున్న మహ్మద్ రెహాన్ మద్నీ (41), హమ్జా మన్సూరి (30)లను కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. కైమన్ జాతికి చెందిన ఐదు మొసళ్ల పిల్లలను అక్రమంగా తరలించేందుకు వారు ప్రయత్నించారు. టూత్‌పేస్ట్ కవర్‌లో స్వల్ప కదలిక కనిపించడంతో కస్టమ్స్ తనిఖీల్లో మొసళ్ల పిల్లలు కనిపించింది. టూత్ పేస్టులో ఐదు నుంచి ఏడు అంగుళాల పిల్ల మొసళ్లు ఉన్నాయి. ప్రత్యక్ష మొసళ్లను దిగుమతి చేసుకోవడానికి లైసెన్స్ అవసరం. కానీ వారిద్దరికీ లైసెన్స్ లేదు.

## డా కోట నీలిమ కి దేవి నవరాత్రి ఉత్సవాలకు ఈవో మనోహర్ రెడ్డి మరియు మహంకాళి ఆలయ పూజారి ఆహ్వానం



సికింద్రాబాద్ జిల్లా (నేటి శుభోదయ): సనత్ నగర్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ డాక్టర్ కోట నీలిమకి మహంకాళి ఆలయ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొనడానికి ఈవో మనోహర్ రెడ్డి మరియు ఆలయ పూజారి గౌరవప్రదమైన ఆహ్వానం అందించారు. హిందూ క్యాలెండర్‌లో ఒక ముఖ్యమైన పండుగ అయిన నవరాత్రి ఉత్సవాలు మహంకాళి ఆలయంలో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకొనబడతాయి. నవరాత్రి పండుగ తొమ్మిది రాత్రుల పాటు జరుపబడే పండుగ, ఇది దుర్గా దేవి మరియు ఆమె వివిధ రూపాలను ఆరాధించడానికి అంకితం చేయబడింది. ఇది చెడుపై మంచి విజయాన్ని సూచిస్తుంది మరియు దేశవ్యాప్తంగా ఉత్సాహంగా జరుపుకుంటారు. మహంకాళి ఆలయ నవరాత్రి ఉత్సవాలు హైదరాబాద్ మరియు ఇతర ప్రాంతాల నుండి భక్తులను ఆకర్షిస్తాయి. డాక్టర్ కోట నీలిమ ఆహ్వానం పట్ల కృతజ్ఞతను తెలియజేస్తూ, నవరాత్రి పండుగలు కేవలం ఆధ్యాత్మిక వేడుక మాత్రమే కాకుండా సమాజంలోని అనేక విభాగాలను ఏకతా పథంలో కట్టిపడేసే పండుగ అని పేర్కొన్నారు. "మహంకాళి ఆలయంలో జరుగుతున్న ఈ పవిత్ర వేడుకలలో పాల్గొనడం నాకు గౌరవంగా ఉంది," అని ఆమె తెలిపారు.

## బేబిమూన్ పాఠశాలలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు

ఖమ్మం నగరరంలోని స్థానిక బేబిమూన్



ఖమ్మం(నేటి శుభోదయ): పాఠశాలలో సోమవారం నాడు బతుకమ్మ సంబురాలు కుల మతాలకు అతీతంగా సామూహికంగా ఆధ్యాత్మిక అనురాగ అనుబంధాలు ఉట్టిపడేలా అందరి పండగలా ఆడి పాడి ఘనంగా కొనియాడారు ఐకమత్యాన్ని చాటిచెప్పారు. రంగురంగుల పూలతో బతుకమ్మని పేర్చి విద్యార్థులు ఉపాధ్యాయులు



రంగ రంగ వైభవంగా ఆటపాటలతో ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కేసా వీరన్న గారు మాట్లాడుతూ ఈ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి వారసత్వానికి అస్థిత్వానికి ప్రతీకని ఇది రెండు వేల సంవత్సరాల చరిత్ర కలిగినదని తెలిపారు ఈ పండుగ పూర్వం శాతవాహనులు కాకతీయులు ఇక్ష్వాకుల కాలంలో జరుపబడింది. అలాగే నిజాం కాలంలో కూడా ఎంతో ప్రాబల్యం ప్రాశస్త్యం పొందింది. ఈ పండుగ బంధాలు అనుబందాలకు ప్రతీకలుగా నిలుస్తుందని తెలిపారు బతుకమ్మ పండుగ ప్రధానంగా ప్రకృతి పండుగ పూలపండుగా ప్రపంచంలోనే ఎంతో ప్రసిద్ధి పొందింది. తంగేడు బీర గునుగు గుమ్మడి పూలలో ఎన్నో ఔషధగుణాలు కలిగివుండి ఆరోగ్యాన్ని కాపాడతాయి. శ్రీ లక్ష్మీ నీమహిమలో అనే ప్రసిద్ధి పొందిన బతుకమ్మ పాటలో విధ్య జ్ఞానం వృద్ధికి ప్రతీకలుగా పార్వతి లక్ష్మీ సరస్వతి ముగ్గురి దేవతల ప్రస్తావన వుంటుందని అన్నారు. అలాగే స్థానిక చరిత్ర జానపద చరిత్ర నైతిక విలువలు ప్రబోధించబడతాయి ముఖ్యంగా త్రిమూర్తుల తత్వం జనజీవన అస్థిత్వం ఆడబిడ్డలు తల్లిగారిండ్లకు రావడం అంతర్లీనంగా కనిపిస్తుంది. ప్రకృతిని ఆరాధించే ఈ పండుగలో ప్రధానంగా ప్రకృతికి మానవునికి వున్న సంబంధాన్ని తెలిపే గొప్ప పండుగని సామూహిక జనజీవన విధానానికి ప్రతీక అని కొనియాడారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు విద్యార్థులు అధిక సంఖ్యలో ఐక్యంగా పాల్గొని విజయవంతం చేశారు.

## స్వరూపానందేంద్ర సరస్వతి హిందూ వాదా..! జగన్ వాదా..!

**తిరుమలలో లడ్డు అపవిత్రమైన నేపథ్యంలో కనీసం స్వరూపానందేంద్ర సరస్వతి ఎందుకు నోరు మెదపలేదు**

**రామతీర్థంలో శ్రీరాముడి విగ్రహ శిరచ్ఛేదం సమయంలోను స్పందించలేదు**

**చంద్రబాబు, రఘురామ కృష్ణంరాజును అరెస్ట్ చేసినప్పుడు జగన్ మానవత్వం ఏమైపోయింది**

**గాంధీ జయంతి రోజున ఉదయం 11 గంటలకు శారదా పీఠాధిపతి చర్చకు సిద్ధం కావాలి**

**తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్**




విశాఖపట్నం జిల్లా(నేటి శుభోదయ): విశాఖపట్నం : శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి హిందూ వాదా లేక (పులివెందుల ఎమ్మెల్యే వైయస్ జగన్మోహన్ రెడ్డి) జగన్ వాదా (అన్య



మతస్థుడు) తెలియడం లేదని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ వ్యాఖ్యానించారు. సోమవారం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తిరుమలలో లడ్డు అపవిత్రమైన అంశంపై తెలుగు రాష్ట్రాలలోనే కాకుండా గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాలలో కూడా హిందువులు ఆందోళన చెందుతున్నారన్నారు. అయినప్పటికీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మాత్రం కనీసం నోరు మెదపడం లేదన్నారు. కేవలం తిరుపతి లడ్డు అపవిత్రమైన సందర్భంలో మాత్రమే కాకుండా.. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రామతీర్థంలో శ్రీరాముడి విగ్రహం శిరచ్ఛేదం అయిన సందర్భంలో కూడా శారదా పీఠాధిపతి ఒక హిందువుగా కనీసం స్పందించలేదు అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో విలువైన భూములను సొంతం చేసుకున్న స్వరూపానందేంద్ర సరస్వతి ...అప్పుడూ...ఇప్పుడూ తన "స్వామి భక్తి "ని ప్రదర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ పరిస్థితులలో విశాఖలోని భీమిలి సమీపంలో కేటాయించిన 15 ఎకరాల ప్రభుత్వ భూమిని మరియు తిరుమల పుణ్యక్షేత్రంలో కేటాయించిన భూమిని కూడా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్వాధీనం చేసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి విజ్ఞప్తి చేశారు. మరో వైపు తెలంగాణ రాజధాని హైదరాబాద్ లో తక్కువ ధరకే అప్పటి కేసిఆర్ ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. ఆ భూమిని కూడా స్వరూపానందేంద్ర నుంచి వెనక్కి తీసుకోవాలని తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నామన్నారు. ఏది ఏమైనప్పటికీ తిరుపతి లడ్డు అపవిత్రమైన నేపథ్యంలో స్వరూపానందేంద్ర సరస్వతి మౌనం వీడి కోట్లాదిమంది హిందువుల మనోభావాలకు శాంత్వన కలిగించేలా వ్యవహరించాల్సి ఉందన్నారు. చంద్రబాబు, రఘురామ కృష్ణంరాజును అరెస్ట్ చేసినప్పుడు నీ మానవత్వం ఏమైపోయింది అని జగన్ ను తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ప్రశ్నించారు?. టీటీడీ మాజీ చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి వెంటనే అరెస్ట్ చేస్తే భక్తులు ఎవరు తిరుమల పుణ్యక్షేత్రం రాకుండా ఉండాలని, అతను హయాంలో టీడీపీ రేట్లు అధికంగా పెంచి రూమ్ రేట్లు పెంచి, సేవలు పెంచి, హిందూ మతం పై జరుగుతున్న దుష్ప్రచారం కాపడాల్సింది గా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఈ సందర్భంగా కోరారు.

### గాంధీ జయంతి రోజున శారదా పీఠానికి వెళతా

గత ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన శారదా పీఠాధిపతి ఎందుకు వైయస్ జగన్మోహన్ రెడ్డికి అంత స్వామి భక్తి ప్రదర్శిస్తున్నారో.. బహిరంగ చర్చకు సిద్ధం కావాలని బి.వి.రామ్ అన్నారు. ఈ నేపథ్యంలోనే శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి అనుసరిస్తున్న వైఖరి ఏమిటో స్వయంగా తెలుసుకునేందుకు.. గాంధీ జయంతి రోజున ఉదయం 11 గంటలకు స్వరూపానందేంద్ర ను కలుస్తానని బి.వి.రామ్ తెలిపారు. తనకు మత గురువుల పట్ల గౌరవం ఉందని అందుకోసం తానే శారదా పీఠానికి వెళ్లి తిరుమలలో లడ్డు అపవిత్రమైన అంశంపై శారదా పీఠాధిపతి వైఖరి ఏమిటో తెలుసుకుంటానని అన్నారు. విలేకరుల సమావేశంలో డాక్టర్ పప్పూర్ నికుంజ్, డాక్టర్ కే. సురేష్, బొల్లినేని వెంకటేశ్వరరావు, చిన్ని వరలక్ష్మి, పి.రాము, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## పీవీ సునీల్‌కుమార్‌ను వెంటనే పోలీసులు అదుపులోకి తీసుకోవాలి..

చంద్రబాబుకు రఘురామ లేఖ

సాక్షులను బెదిరిస్తున్న సీఐడీ మాజీ చీఫ్‌ను అరెస్ట్ చేయాలన్న రఘురామకృష్ణరాజు

తనపై టార్చర్ కేసులో సాక్షులుగా ఉన్న పోలీసులు, వైద్యులను బెదిరిస్తున్నారంటూ ఆరోపణ



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): సునీల్‌కుమార్‌పై జులై 11న పట్టాభిపురం పీఎస్‌లో హత్యాయత్నం కేసు నమోదైనట్లు వెల్లడి సాక్షులను బెదిరిస్తున్న సీఐడీ మాజీ చీఫ్ పీవీ సునీల్‌కుమార్‌ను వెంటనే పోలీసులు అదుపులోకి తీసుకోవాలని ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు కోరారు. ఈ మేరకు ఆయన ఆదివారం సీఎం చంద్రబాబునాయుడుకు లేఖ రాశారు. "వైసీపీ హయాంలో నాపై జరిగిన కస్టోడియల్ టార్చర్ కేసు, దానిలో గుర్తించిన అంశాలపై ఈ నెల 27న ప్రముఖ తెలుగు దినపత్రికలో కథనం ప్రచురితమైంది. ఆ మరుసటి రోజు నుంచి పీవీ సునీల్‌కుమార్ కేసులో సాక్షులుగా ఉన్న పోలీసులు, వైద్యులను బెదిరిస్తున్నారు. ఆయన్ను వెంటనే పోలీసులు కస్టడీలోకి తీసుకోవాలి. నా ఫిర్యాదు మేరకు అప్పటి సీఎం జగన్, డాక్టర్ ప్రభావతి, విజయ్ పాల్, పీఎస్ఆర్ ఆంజనేయులు, పీవీ సునీల్‌కుమార్‌పై జులై 11న పట్టాభిపురం పీఎస్‌లో హత్యాయత్నం కేసు నమోదైంది. ఈ కేసులో నాలుగో నిందితుడైన విజయ్‌పాల్ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఇప్పుడు పీవీ సునీల్‌కుమార్ సాక్షుల్ని బెదిరించడం చేస్తున్నారు. అందుకే వెంటనే ఆయన్ను పోలీసులు అరెస్ట్ చేయాలి" అని ఎమ్మెల్యే రఘురామ తన లేఖలో పేర్కొన్నారు.

## రౌడీ షీట్ కలిగిన వ్యక్తులు సత్ప్రవర్తనతో మెలగాలని అన్నారు



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): విశాఖపట్నం జిల్లా టౌన్ కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో నేర నియంత్రణ కొరకు అనుమానిత వ్యక్తులను, రౌడీషీటర్ల ను కౌన్సిలింగ్ నిర్వహించిన సిఐ చంద్రశేఖర్.. తన పరిధిలో నేర నియంత్రణ కొరకు ఉన్నతఅధికారుల ఆదేశాల మేరకు కఠినంగా వ్యవహరిస్తామని.. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం అమలపరుస్తానని ప్రతి పిటిషన్ పరిశీలించి తగు న్యాయం చేస్తానని రౌడీ షీట్ కలిగిన వ్యక్తులు సత్ప్రవర్తనతో మెలగాలని అన్నారు.

## సోషల్ మీడియా వేదికగా జరిగే ఇలాంటి వికృత చేష్టలను తీవ్రంగా ఖండిస్తున్నా



మంత్రి కొండా సురేఖ గాంధీ భవన్ లో భావోద్వేగానికి గురయ్యారు. అంతేకాకుండా.. మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్ లపై నిప్పులు చెరిగారు. తాను.. నిన్నటి నుంచి అన్నం తినలేదని, నిద్రకూడా పట్టలేదంటూ కూడా కన్నీళ్లు పెట్టుకున్నారు. ఇటీవల సిద్దిపేటలో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి హోదాలో కొండా సురేఖ వెళ్లారు. అక్కడ ఎంపీ అయిన.. రఘునందన్ రావు.. పూలమాల వేసి మంత్రిగారికి వెల్ కమ్ చెప్పారు. కొంత మంది దీన్ని సోషల్ మీడియాలో ఘోరంగా ట్రోల్ చేశారు. సోషల్ మీడియా వేదికగా జరిగే ఇలాంటి వికృత చేష్టలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సోషల్ మీడియాలో అందురు కూడా.. బాధ్యతగా వ్యవహరించాలని అందరిని కోరుతున్నట్లు మాజీ మంత్రి హరీష్ రావు ట్విట్ చేశారు. మరోవైపు కొండా సురేఖపై ట్రొలింగ్ లపై మంత్రి సీతక్కకూడా స్పందించారు. ఇది హేయమైన చర్య అని అన్నారు.

## కోల్‌కతా హత్య కేసులో సీబీఐ, బెంగాల్ సర్కార్?పై సీరియస్..



పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో వైద్యురాలిపై హత్య, ఆర్థిక అవకతవకలపై సీబీఐ విచారణలో కీలకమైన ఆధారాలు బయటకు వచ్చాయని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ కేసును ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు జేబీ పార్దీవాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా బెంగాల్ సర్కార్ పై సీరియస్ అయింది. ఆసుపత్రిలో సీసీటీవీల ఏర్పాటు, మరుగుదొడ్లు, వైద్య సదుపాయాల దగ్గర ప్రత్యేక విశ్రాంతి గదుల నిర్మాణంలో ఆలస్యంపై మమతా బెనర్జీ ప్రభుత్వంపై మండిపడింది సుప్రీంకోర్టు. పనులు ఎందుకు ఆలస్యంగా కొనసాగుతున్నాయి.. మేం ఆగస్టు 9 నుంచి పర్యవేక్షిస్తున్నాం.. జరుగుతున్న పనిని అక్టోబర్ 15 లోపు పూర్తి చేయాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. అలాగే, ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ ఆర్థిక అవకతవకల కేసు కోల్‌కతా కోర్టులో విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) తీరుపై ఈరోజు న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ కేసులో పోలీసు ఇన్‌స్పెక్టర్ అభిజిత్ మోండల్, ఆర్‌జీ కర్ ఆసుపత్రి మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌ల దగ్గర నుంచి మరింత సమాచారం సేకరించేందుకు మరింత కస్టడీని కస్టడీని పొడిగించాలని కోరింది. అలాగే, తాలా పోలీస్ స్టేషన్ నుంచి సీసీటీవీ ఫుటేజీతో సహా డీవీఆర్లు, హార్డ్ డిస్కులు, మొబైల్ ఫోన్‌ల నుంచి సేకరించిన డేటాలో కీలకమైన వాస్తవాలను వెలికితీసినట్లు సీబీఐ పేర్కొనింది. ఇక, అభిజిత్ మోండల్ తరపు న్యాయవాది వాదిస్తూ.. రోజుల తరబడి జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నా.. ఇప్పటి వరకు ఎలాంటి ఆధారాలను సేకరించలేదని పేర్కొన్నారు. సీబీఐ వద్ద డేటా ఉంటే మళ్లీ కస్టడీ ఎందుకు అని అడిగారు. అలాగే, సందీప్ ఘోష్ తరపు న్యాయవాది వాదిస్తూ.. నా క్లైంట్ ఆర్‌జీ కర్ ఆసుపత్రి ప్రిన్సిపాల్.. తాలా పోలీస్ స్టేషన్‌కి కాదు అన్నారు. సందీప్ ఘోష్ బెయిల్‌ను జాప్యం చేసేందుకే సీబీఐ కస్టడీని కోరుతుందని డిఫెన్స్ ఆందోళన వ్యక్తం చేసింది. సీబీఐ కస్టడీలో ఐదు రోజులు ఉన్నప్పటికీ.. వారు ఒక్కసారి కూడా నా క్లయింట్‌ను ప్రశ్నించలేదని సందీప్ ఘోష్ లాయర్ పేర్కొన్నారు. దీంతో సందీప్ ఘోష్, అభిజిత్ మండల్ కస్టడీని పొడిగించాలన్న సీబీఐ అభ్యర్థనను తిరస్కరించిన న్యాయస్థానం.. నిందితులిద్దరినీ మరో నాలుగు రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీలో ఉంచాలని ఆదేశించింది. తదుపరి విచారణ అక్టోబర్ 4వ తేదీకి వాయిదా వేసింది.

# హైదరాబాద్ భవిష్యత్ కోసమే ఇదంతా..

## హైడ్రాపై మహేశ్ కుమార్ గౌడ్..!



**హైదరాబాద్, :** హైడ్రా రాకతో హైదరాబాద్ లోని అక్రమార్కులు భయపడి పోతున్నారు. ఇప్పటికే హైడ్రా పలు అక్రమ కట్టడాలను కూల్చివేసింది. అయితే హైడ్రాపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. హైడ్రా రాక్షసుడు కాదని.. రక్ష అని అన్నారు. కాగా తాజాగా రాష్ట్ర ప్రభుత్వం మూసీ ప్రక్షాళనకు నడుము బిగించింది. మూసీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న నిర్మాణాలను తొలగించనున్నారు. బాధితులకు డబుల్ బెడ్ ఇళ్లు కేటాయించనున్నారు. తాజాగా హైడ్రా, మూసీ ప్రక్షాళనపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. వరదల నివారణకే మూసీ ప్రక్షాళన చేపట్టామని వివరించారు. భారీ వర్షం కురిస్తే హైదరాబాద్ లో ఎక్కడ బడితే అక్కడ నీరు నిలిచిపోతుందని.. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. అందుకే మూసీ ప్రక్షాళన చేపట్టినట్లు పేర్కొన్నారు. తాము ఏం చేసినా హైదరాబాద్ భవిష్యత్ కోసమే చేస్తామని తెలిపారు. హైదరాబాద్ కు వయొనాడ్ దుస్థితి తలేత్తవద్దన్నారు. వరదలు వస్తే హైదరాబాద్ ఎలా ఉంటుందో ఊహించుకోవడమే భయంగా ఉందన్నారు. మూసీ ప్రక్షాళన బీఆర్ఎస్ మేనిఫెస్టో ఉందో లేదా చెప్పాలని డిమాండ్ చేశారు. గ్లోబల్ వార్మింగ్ గురించి బీఆర్ఎస్ నేతలకు అవగాహన లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ ఆస్తులను కబ్జా చేస్తే ఊరుకునేది లేదన్నారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకే హైడ్రా ఉందన్నారు. మూసీలో ఇప్పటి వరకు పేదల గుడిసెలు ఒక్కటి కూడా కూల్చలేదని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. మూసీని ప్రక్షాళన చేస్తేనే బాగుంటుందన్నారు. అక్రమణలను తొలగిస్తేనే హైదరాబాద్ కు భద్రత ఉంటుందని వివరించారు. పేదవాడిని అన్ని రకాలుగా ఆదుకుంటామని పేర్కొన్నారు. పేదోడిని ఆదుకునే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని తెలిపారు. హైదరాబాద్ భవిష్యత్ ను ఆలోచించి.. దీర్ఘకాలిఖ ఆలోచనలతో ముందుకు వెళ్తున్నామని వివరించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి 90 శాతం మంది మద్దతు ఉందని గుర్తు చేశారు. ఫామ్ హౌస్ అభివృద్ధి చెందితే హైదరాబాద్ అభివృద్ధి చెందినట్లు కాదన్నారు. హైడ్రాపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయవద్దని కోరారు.

# బిజెపి ప్రభుత్వాన్ని తరిమికొట్టండి. హర్యానా ప్రజలకు ప్రియాంక పిలుపు



అంబాలా (హర్యానా) : హర్యానాలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని ఓటర్లు తమ ఓటుతో తరిమికొట్టాలని కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వాద్రా అన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికలు అక్టోబర్ 5న జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్, బిజెపిల ఎన్నికల ప్రచారాలు జోరందుకుంది. అంబాలాలోని నారైంగరాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో సోమవారం ప్రియాంక గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు, క్రీడాకారులు, సైనికులు యావత్ దేశ గౌరవాన్ని నిలబెడుతుండగా, బిజెపి మాత్రం వారిని ఎప్పుడూ అవమానిస్తూనే ఉంది. గడచిన పదేళ్లలో రైతులపై లాఠీచార్జ్ చేసి దారుణంగా ప్రవర్తించారు. రైతులు డిమాండ్ చేస్తున్న ఎంఎస్పి హామీని కూడా ఇవ్వలేదు. అసలు హర్యానా ప్రజల కోసం బిజెపి ఏం చేసిందో చెప్పాలని ప్రియాంక డిమాండ్ చేశారు. మన రెజ్లర్లను ఎలా ట్రీట్ చేశారో అందరికీ తెలుసు. రోడ్డుపై ఆందోళనలు చేసేలా చేశారు. కష్టపడి పనిచేసే హర్యానా పిల్లలకు ఉపాధి లభించలేదు' అని ఆమె అన్నారు. 'మనం రెజ్లర్లు రోడ్డుపై నిరసన తెలియజేస్తున్నా.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎప్పుడూ వారి వద్దకు వెళ్లలేదు. వారితో మాట్లాడేందుకు ఐదు నిమిషాల టైం కూడా ఆయనకు లేదు. తాజాగా ఒలింపిక్స్‌లో ఏం జరిగిందో మీరంతా చూశారు. అందుకే, ఆత్మగౌరవం కోసం పోరాడండి. ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా పోరాడండి. బిజెపిని గద్దె దించడం కోసం పోరాడండి. రాష్ట్రంలోని ప్రజలంతా ఆత్మగౌరవంతో బ్రతకాలనుకుంటే, అందరికీ సమ న్యాయం జరగాలంటే మీ ఓటుతో బిజెపి ప్రభుత్వాన్ని తరిమికొట్టండి' ప్రియాంక గాంధీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగింది. పేపర్ లీకేజీలు జరిగాయి. ప్రభుత్వ సంస్థల్లో ఖాళీలున్నాయి. రాష్ట్ర ప్రజల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేసిన బిజెపి ఇప్పుడు ఏదో చేస్తామని చెబుతున్నారు. ఇప్పటికే రైతులు, మల్లయోధులు, యువత అనేక సమస్యలను ఎందుకు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ కేవలం కుంభకోణాలు మాత్రమే జరుగుతున్నాయి. హర్యానా ప్రజల ఆత్మగౌరవం కోసం ప్రభుత్వ మార్పు కోసం కాంగ్రెస్‌కు ఓటు వేయండి అని హర్యానా ప్రజలను ప్రియాంక కోరారు.ఁ

# తెలంగాణ భవన్ ను ముట్టడించిన కాంగ్రెస్ కార్యకర్తలు



**హైదరాబాద్, :** మంత్రి కొండా సురేఖపై బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సెప్టెంబర్ 30, సోమవారం నాడు బంజారాహిల్స్‌లోని బీఆర్ఎస్ ప్రధాన కార్యాలయం తెలంగాణ భవన్‌ను ముట్టడించారు. తెలంగాణ భవన్ ఎదుట కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున వచ్చి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించారు. ఈ సమయంలో అక్కడే ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ కార్యకర్తలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఇరు పార్టీ కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కొద్దిసేపు తోపులాట కూడా జరిగింది. కొండా సురేఖపై బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందంటూ కాంగ్రెస్ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు.కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కొంతమంది కార్యకర్తలు బాహాబాహీకి దిగారు. దీంతో తెలంగాణ భవన్ వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడికి చేరుకున్న పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టారు.

# వడ్డీతో కలిపి రూ.8,465 కోట్లు చెల్లించిన ఎయిర్‌టెల్



న్యూఢిల్లీ: ప్రముఖ టెలికమ్యూనికేషన్స్ సేవల సంస్థ భారతీ ఎయిర్‌టెల్ టెలికాం విభాగానికి చెల్లించాల్సిన బకాయిలను కొంత తీర్చినట్లు ప్రకటించింది. 2016లో సంస్థకు కేటాయించిన స్పెక్ట్రమ్‌కు సంబంధించిన బకాయిను 9.3 శాతం వడ్డీతో కలిపి మొత్తం రూ.8,465 కోట్లను తిరిగి చెల్లించినట్లు సంస్థ పేర్కొంది. టెలికాం కంపెనీలు చెల్లించాల్సిన సర్దుబాటు చేసిన స్థూల ఆదాయం (ఏజీఆర్) బకాయిలకు సంబంధించిన పిటిషన్‌ను ఇటీవల సుప్రీంకోర్టు కొట్టివేసింది. దాంతో కంపెనీలు చేసేదేమిలేక బకాయిలు చెల్లిస్తున్నట్లు కొందరు అభిప్రాయపడుతున్నారు. ఈ ఏజీఆర్ లెక్కింపులో తప్పులు దొర్లాయని, వాటిని సవరించాలంటూ గతంలో వొడాఫోన్ ఐడియా, భారతీ ఎయిర్‌టెల్ సంస్థలు కోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. ఈ బకాయిలపై బహిరంగ విచారణ జరపాలని కోరాయి. ఈమేరకు సుప్రీంకోర్టు విచారణ జరిపి సంస్థలు దాఖలు చేసిన పిటిషన్‌ను ఇటీవల కొట్టివేసింది. ప్రభుత్వానికి ఇచ్చే పూర్తి బకాయిలు చెల్లించాల్సిందేనని స్పష్టం చేసింది. టెలికాం కంపెనీలు లైసెన్స్ రెన్యువల్ చేయడానికి, స్పెక్ట్రమ్ వినియోగించుకున్నందుకు ప్రభుత్వానికి డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. కొన్ని కారణాల వల్ల బకాయిలు చెల్లించకపోతే తిరిగి వడ్డీతో సహా జమ చేయాలి. ఇవి ఏజీఆర్ కిందకు వస్తాయి. కొన్ని సంస్థల నివేదిక ప్రకారం వొడాఫోన్ఐడియా 2024 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి ఏజీఆర్ బకాయిలు రూ.70,320 కోట్లు, భారతీ ఎయిర్‌టెల్ రూ.43,980 కోట్లు కట్టాల్సి ఉంది.

# నింద భోజనం



కొన్ని నైతిక బోధలు అన్నిచోట్లా కనబడతాయి. అబద్ధము ఆడరాదు. జీవహింస చేయరాదు... ఇలా! కానీ, వారణాసిలోని కబీర్ జన్మస్థలైన కబీర్ మఠ్‌కు వెళ్లినప్పుడు అక్కడ కనిపించే మొదటి నైతిక బోధ 'నిందలు వేయరాదు' అని! కబీర్ దాస్ తన ప్రబోధాలలో ఎక్కువగా అప్రమత్తం చేసింది నిందలు వేసే వారి గురించే!! 'వేయిమంది పాపులను కలిసినా ఫరవాలేదు నిందలు వేసే ఒక్కణ్ణి తప్ప. నిందలు వేసే వాని శిరము వేయి పాపాల పుట్ట' అన్నాడాయన. సిసలైన వేటగాడు ఉత్త చేతులతో ఇంటికొచ్చి నింద అడవి మీద వేయడు. ఆహార సేకరణ కాలంలో అనునిత్యం చెమటోడ్చి, రక్తం చిందించి ఆహారం సేకరించుకోవాల్సి వచ్చినప్పుడు ప్రతి బలహీన పురుషుడు నోటికి నేర్చిన మాట నింద. వేటే దొరకలేదు... నది పొంగింది... తేనెటీగలు తరుముకున్నాయి... బాణం దిగినా సరే పారిపోయింది. తర్వాతి కాలంలో సకల చేతగానితనాలకీ, అగణిత అప్రయోకత్వాలకీ చవటలు వెతుక్కునే అన్ని నిందలకూ కనిపెట్టుకున్న అడ్రస్ ఒకటి ఉంది. దాని పేరు ఖర్మ. నింద ఖర్మ మీద వేస్తే ఆ తర్వాత మన దేశంలో వేరే ఏమీ చేయనక్కర్లేదు. 'ఏం చేస్తామండీ ఖర్మ' అని తడవకోసారి అంటూ ఉంటే చాలు. సాఫల్య కర్మల కోసం కాదా కర్మ?అప్రయోజకత్వం అక్కసుకు సింహద్వారం. వైఫల్యం అహంకారానికి గొడ్డుకారం. కళ్లెదుట కష్టపడి పని చేసేవాడు, భార్యాపిల్లలను చక్కగా చూసుకునేవాడు, డబ్బు జాగ్రత్త చేసుకునేవాడు, తెలివిగా మసలుకునేవాడు, వ్యసనాలకు దూరంగా ఉండేవాడు, వచ్చిన విద్యను అంటిపెట్టుకుని ఉండేవాడు, తెగించి కొత్తదారులు కనిపెట్టేవాడు... వీళ్లంతా ముందుకు వెళుతుంటే విజేతలై అధిగమిస్తుంటే ఇవన్నీ చేయలేని, చేయరాని, చేసేందుకు కనీసం ప్రయత్నించి చూడని ప్రతి గాడిదకూ చేతికి అందే మారణాయుధం నింద. గెలిచినవాడిని ఓడించేందుకు ధర్మబద్ధమైన ఏ ఆయుధమూ లేని పరాజితుడు అంతిమంగా ప్రయోగించే పాశుపతాస్త్రం నింద. ఇది టీకా లేని క్రిమి. నాల్కల ద్వారా వ్యాపించే మహమ్మారి. పాఠశాల విద్య తద్వారా తెలుగు భాష ముందుకు సాగడానికి చిన్నయ సూరి ఆవిష్కృతం చేసిన అతి ముఖ్యమైన కృషి 'బాల వ్యాకరణం' వేలాదిగా అమ్ముడుపోవడం మొదలుపెట్టాక ఆయన మీద పడ్డ నింద- అది కాపీ రచన అని... అది వేరెవరో పండితుడు రాశాడు అని. చిన్నయ సూరి ఈ గండం నుంచి గట్టెక్కడానికి గురు సమానులైనవారి వైపు ఆశగా చూస్తే వారూ చేసిన పని 'అవును.. కాపీయే' అని నిందించడం. ఐదారేళ్లు చిన్నయ సూరి నిందను మోశాక నింద ఓడిపోయింది. చిన్నయ సూరి మిగిలాడు. ఒక వేశ్య రచన చేయుటయా... ఆస్థానాలలో ఆడే దేవదాసి కవిత్వం చెప్పుటయా అని నాటి పెద్దలకు ముద్దు పళని మీద ఆగ్రహం వచ్చింది. 'లోపల ఏముందో తర్వాత.. ముందు అశ్లీలం అని నింద వేయండి' అన్నారు. ఆ నిందను జయించి తెలుగు సారస్వతంలో తన స్థానం దక్కించుకోవడానికి 'రాధికా సాంత్వనం' ఎంత సాంత్వనం కోల్పోయిందని? తప్పులు, పొరపాట్లు చేయడం మానవ సహజం. పురాణాలూ ఈ సందర్భాలను ఎత్తి చూపాయి. రాముణ్ణి మాయలేడి వెంట పంపి సీత తప్పు చేసింది. ఆ తప్పు వల్ల ఆమెలో ఆందోళన జనించింది. ఆ ఆందోళన ఇంగితం కోల్పోయేలా చేసింది. ఎంతకూ రాని రాముని గురించి పరితపిస్తూ, రక్షణకు వెళ్లమని, 'నా మీద కన్నేసి నువ్వు కదలడం లేదు కదూ' అని లక్ష్మణుడి మీద నింద వేసే సరికి అతడు హతాశుడయ్యాడు. తర్వాతి కాలంలో ఈ సీతమ్మే ఘోర నిందను ఎదుర్కొంది. అగ్నిపునీతగా నిలిస్తే తప్పు నింద వదల్లేదు. సకల లీలా మాధవుండైన శ్రీకృష్ణుడు కూడా నిందచేసే లీలకు చకితుడయ్యి జాంబవంతుడితో యుద్ధానికి దిగాడు శమంతకమణి కోసం! ఆ మాటకొస్తే ఆడిన మాట తప్పాడన్న నింద వస్తుందన్న భయం లేకపోతే హరిశ్చంద్రుడు పడేవాడా అన్ని కష్టాలు? దేనికీ జడవనివాణ్ణి జడిసేలా చేయగలదు నింద. నిందలు ఎందుకు వేస్తారు అంటే అది చాలా సులభమైన పని కనుక అంటారు మనస్తత్వ శాస్త్రవేత్తలు. గుచ్చుకుంటున్న స్వీయ వైఫల్యాలకు కాసింత మలాము రాసుకోవడానికి ఎదుటివారికి మలం పూస్తారు ఇట్టివారు. అక్కసును, ద్వేషాన్నీ గెలుపుగా మార్చుకునేందుకు దేశాలపై, జాతులపై, మతాలపై, కులాలపై, వ్యక్తులపై, సార్థకులపై నిందలు వేస్తారు. నిందకు దండన అనుమతి ఉంది. చేతబడి చేస్తున్నారన్న నింద వేశాక ఊరంతా కలిసి వారిని చంపుతుంటారు. నింద బలిగోరుతుంది. విడిపోయి తమ దారి తాము చూసుకుందామనుకునే తోబుట్టువులు ఇవాళ సుపారీ ఇస్తున్నది నిందకే. నిందలు వేసేవారు పదేపదే నెగెటివ్ ఆలోచనల్లో చిక్కుకుని ఏమీ సాధించలేక చరిత్రహీనులుగా మిగులుతారనడానికి ఆధారాలున్నాయి. నేటి సోషల్ మీడియా అంతా నిందలు వేసే మందబుద్ధు లతో ఎంతగా నిండి ఉందంటే రోజూ వేల కొలది పోస్టుల పాపపుకూడు ఉడికి వడ్డనవుతున్నది. ఈ భోజనానికి ఎగబడుతున్న అమాయకులు ఎందరో. కవులు, రచయితలు ఎప్పుడైనా ఈ దారి తొక్కుతున్నారా ప్రయివేటు సంభాషణలను నిందలతో నింపుతున్నారా, చెక్ చేసుకోవాలి. మొదట నింద వేసినవారు సచ్ఛీలురు అయిపోవడం నింద సమకూర్చే అతి పెద్ద లాభం. అంత మాత్రం చేత నింద వేసిన వారు గెలిచినట్టు కాదు. మోసినవారు ఓడినట్టు కాదు. సదుద్దేశంతో సద్విమర్శ చేసేవారిని ఇంటిలో నాటే చెట్టంత దగ్గరగా ఉంచుకోమన్నాడు కబీర్ దాస్. సమాజం సద్విమర్శతో నిర్మితమవుతుంది. నిందతో కాదు. నింద నిందపడి పాడుగానూ!

# లెబనాన్పై ఇజ్రాయిల్ దాడి

లెబనాన్పై వైమానిక, క్షిపణిదాడులు జరుపుతున్న ఇజ్రాయిల్ వాటిని మరింత తీవ్రం గావించేందుకు భూతల దాడులకు సిద్ధమౌతున్నట్లు వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. మధ్య ప్రాచ్యంలో పరిమిత యుద్ధం కోసం తహతహలాడుతున్న ఈ ఉన్మాది చర్యలను యావత్ ప్రపంచమూ ఖండించాలి. దాని ప్రతికూల ప్రభావం ఆ ప్రాంతా నికి మాత్రమే పరిమితం కాదు. ఇటీవల అది జరిపిన పేజర్లు, వాకీటాకీల పేల్చివేత దాడులతో లెబనాన్లో ప్రబల శక్తిగా ఉన్న హిజబుల్లా సాయుధ సంస్థకు తీవ్ర ఎదురుదెబ్బలతో పాటు కొంతమంది ప్రముఖ నేతలను కూడా అది కోల్పోయింది.దానికి ప్రతీకారంగా శక్తివంతమైన ఖాదర్-1 క్షిపణితో తొలిసారిగా ఇజ్రాయిల్ రాజధాని టెల్అవీవ్ నగరం మీద దాడిచేసింది. అది ఖండాంతర క్షిపణి కాకు న్నా ఆ లక్షణాలు కలిగిన శక్తివంతమైన ఆయు ధంగా చెబుతున్నారు. ప్రమాద ఘంటికలను మోగించటంతో పది లక్షల మంది నగర పౌరులు రక్షణ కోసం కలుగుల్లోకి పరుగులు తీశారని వార్తలు, దాన్ని తిప్పికొట్టామని నెతన్యాహు యంత్రాంగం చెబుతున్నప్పటికీ ఉత్తర ఇజ్రాయిల్ ప్రాంతంలో ఇరవైలక్షల మంది పౌరులు ప్రాణాలు అరచేత పట్టుకొని ఎప్పుడేం జరుగుతుందో అన్న భయంతో ఉన్నారని, స్కూళ్లను మూసివేశారని వార్తలు వచ్చాయి. ఇప్పటి వరకు హిజబుల్లా గరిష్టంగా ఇరవై కిలోమీటర్లవరకు ప్రయాణించే క్షిపణులతోనే దాడులు జరిపింది. మూడువందల కిలోమీటర్లు, అంతకు మించి దూరం, భారీ మొత్తాలలో పేలుడు పదార్థాలను మోసుకు పోగల క్షిపణులు దానికి ఇరాన్ సరఫరా చేసిందన్న వార్తలు, వాటిని ప్రయోగిస్తే ఏం జరుగుతుందనేది చర్చగా ఉంది. ఒకవేళ అదే జరిగితే దానికి ఇజ్రాయిల్, గాజా, వెస్ట్బాంక్ ప్రాంతాలలో అది జరుపుతున్న మారణకాండకు నిస్సిగ్గుగా మద్దతు ఇస్తున్న దేశాలే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఇరాన్ను రెచ్చగొట్టేందుకు ఇజ్రాయిల్ చేస్తున్న ప్రముఖుల హత్యలు, దాడులు తెలిసిందే. మధ్యధరా, ఎర్ర సముద్రాల్లో అమెరికా, బ్రిటన్ యుద్ధ నౌకలు దానికి కాపుగా సిద్ధంగా ఉన్నాయి. ఎంత గా రెచ్చగొట్టినా పశ్చిమ దేశాలలో వలలో పడకుండా ఇరాన్ నాయ కత్వం సంయమనం పాటిస్తోంది. సహనానికి కూడా ఒక హద్దు ఉంటుంది. ఎంత కాలం అలా ఉండగలదనేది ప్రశ్న. అదేమీ మరొక దేశాన్ని ఆక్రమించుకొనేందుకు చూడటం లేదు. ఇజ్రాయిల్ దురాక్రమణలో ఉన్న పాలస్తీనా విముక్తి పొందాలని, అక్కడి పౌరులపై జరుపుతున్న మారణకాండను ఆపాలని మాత్రమే కోరుతోంది. దాని విముక్తికోసం అన్ని విధాలుగా సాయపడుతోంది. గాజాపై ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులకు నిరసనగా ఎమెన్లోని హౌతీ సాయుధులు జరుపున్న దాడుల కారణంగా మధ్య ధరా -ఎర్ర సముద్రాలను కలుపుతూ తవ్విన సూయజ్ కాలువ ద్వారా అరేబియా సముద్రంలోకి ప్రవేశించే నౌకల



రవాణాకు ఆటంకం కొనసాగుతోంది. నౌకలు ఆఫ్రికాను చుట్టి రావటం ఎంతో ఖర్చుతో కూడు కోవటమేగాక అధిక సమయం కూడా పడుతోంది. దీనివలన పడే భారాలను జనాలు మోయాల్సి వస్తోంది.గాజాలో జరుపుతున్న మారణకాండను ఇంతవరకు పశ్చిమదేశాలు నివారించలేకపోయాయి. మరోవైపు లెబనాన్లోకి చొచ్చుకుపోయేందుకు ఇజ్రాయిల్ పూనుకుంది. అక్కడ ఉన్న హిజబుల్లా స్థావరాలన్నిం టినీ ధ్వంసచేస్తానంటోది. ఈ తరుణంలో హిజబుల్లాతో 21రోజుల తాత్కాలిక కాల్పుల విరమణ అంటూ అమెరికా, ఫ్రాన్స్ ఒక ప్రతిపాదనను ముందుకు తెచ్చాయి. పాలస్తీనాపై శాశ్వత కాల్పుల విరమణ సంగతి తేల్చని ఈ దేశాలు ఇప్పుడు ఎందుకు ఈ విధంగా మాట్లాడుతున్నట్లు? లెబనాన్ ఆక్రమణకు సర్వసన్నద్ధాలు చేసుకొనేందుకు, అవసరమైన ఆయుధాలను సమకూర్చు కొనేందుకు దానికి అవకాశం కల్పించే దుష్ట ఆలోచన కూడా లేదని ఎలా చెప్పగలం. ఇప్పటికే ఇజ్రాయిల్ అన్ని రకాల నిబంధనలు, సాంప్రదాయాలను తోసిరాజని తెగబడుతోంది. అంతర్జాతీయ కోర్టు తీర్పులను ఖాతరు చేయటం లేదు. దాని మీద ఆంక్షల విధించేందుకు భద్రతా మండలిలో వచ్చిన తీర్మానాలన్నింటినీ అమెరికా వీటోతో అడ్డుకొని కాపు కాస్తోంది. మరి కొద్ది రోజుల్లో గాజా మారణకాండకు ఏడాది నిండనుంది. కొద్ది రోజుల్లోనే హమాస్ సాయుధులను మట్టుపెడతామని చెప్పిన ఇజ్రాయిల్కు అది సాధ్యం కాలేదు. అలాంటిది హమాస్ కంటే ఎన్నోరెట్లు బలం కలిగిన హిజబుల్లాను లొంగదీసుకోవటానికి పూనుకోవటం దుస్సాహసానికి పాల్పడటమే అని అనేకమంది విశ్లేషకులు హెచ్చరిస్తున్నప్పటికీ ముందుకు పోతున్నారు. తన రక్షణ కోసం అవసరమంటూ గతంలో దక్షిణ లెబనాన్ను ఆక్రమించుకొని విధిలేక వెనక్కు వచ్చిన ఇజ్రాయిల్ పాఠాలు నేర్చుకున్నట్లు లేదు.యూదు దురహంకారులు మధ్య ప్రాచ్యాన్ని మంటల్లోకి నెడుతున్నారు. వారికి అమెరికా, ఇతర పశ్చిమదేశాలు వంతపాడటం గర్హనీయం.

# తమిళనాడు గవర్నర్ జాతి వ్యతిరేక ప్రసంగం

రాష్ట్ర గవర్నర్లు రాజ్యాంగాన్ని తిరస్కరించే స్థితికి దేశం చేరుకోవడం అత్యంత తీవ్రమైన విషయం. భారతదేశ లౌకికవాదం యూరోపియన్ భావన అంటూ తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి ఒక బహిరంగ కార్యక్రమంలో చేసిన ప్రసంగం సంఘ్ పరివార్ పాలన దేశాన్ని ఎటువైపు నడిపిస్తున్నదో స్పష్టం చేస్తోంది. రాజ్యాంగానికి కట్టుబడి ఉంటానని ప్రమాణం చేసిన గవర్నర్ రాజ్యాంగాన్ని త్యజించిన తర్వాత ఒక్క క్షణం కూడా ఆ పదవిలో కొనసాగడం తగదు. కన్యాకుమారిలో హిందూ ధర్మ విద్యాపీఠ్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ జాతి వ్యతిరేక ప్రసంగం చేశారు. రాజ్యాంగ పీఠికలో స్పష్టంగా నిర్వచించిన లౌకికతత్వాన్ని గవర్నర్ బహిరంగంగా ఖండించారు. "భారతదేశ ప్రజలమైన మేము, ఈ దేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి, భారత పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచన, భావ ప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనలలో స్వాతంత్ర్యాన్ని, అంతస్తుల్లోను, అవకాశాల్లోనూ సమానత్వాన్ని చేకూర్చుటకు, వారందరిలో వ్యక్తి గౌరవాన్ని, జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించు కోవడానికి మన రాజ్యాంగ పరిషత్తులో చర్చించి తీర్మానించి, చట్ట రూపంలో మాకు మేము సమర్పించుకుంటున్నాము". ఇది రాజ్యాంగ పీఠికలో స్పష్టంగా పేర్కొనబడింది. ఇది దేశ ప్రజలందరి సమగ్రత, సోదరభావాన్ని పెంపొందించడానికి నిర్ణయించినది. ఆర్.ఎన్.రవి, ఆయన నియమించిన సంఘ్ పరివార్ కనీసం ఈ ఉపోద్ఘాతం చదవాలి. సెక్యులరిజం అనేది ప్రజాస్వామ్యం యొక్క అత్యంత అందమైన భావన. వివిధ మతాలు, కుల సమూహాలు, వివిధ భాషలు మాట్లాడే, విభిన్న ఆచారాలు కలిగిన భారత దేశాన్ని ఇతర దేశాల నుండి వేరుగా ఉంచేది మన లౌకిక సంస్కృతే. 75 ఏళ్లుగా మనం కాపాడుకున్న లౌకికవాదం భారతీయ సంస్కృతి కాదన్న స్పందన గవర్నర్ వ్యక్తిగత అభిప్రాయమని చెప్పలేం. సంఘ్ పరివార్ ఒక పథకం ప్రకారం ముందుకు తెస్తున్న ప్రాజెక్ట్ ఇది. కొన్ని వర్గాలను మభ్యపెట్టడానికే లౌకికవాదాన్ని రాజ్యాంగంలో భాగం చేశారని గవర్నర్ చెప్పడాన్ని బట్టి విషయం మరింత స్పష్టమవుతున్నది. ఇక్కడ పుట్టి పెరిగిన వారందరూ భారతీయులేనని అంగీకరించే నిష్కాపట్యం లౌకికవాదంలోని ప్రధానాంశం. మతంతో సంబంధం లేకుండా మనమంతా మనుషులమనే ఇంగితజ్ఞానంతో ప్రతి భారతీయుడు మార్గనిర్దేశం




చేయాలని రాజ్యాంగం నొక్కి చెబుతోంది. అందరికీ న్యాయం, సమానత్వం రావాలి. కానీ ఆర్ఎస్ఎస్ భావజాలంతో నడిచే ఆర్.ఎన్.రవి అలా ఆలోచించలేదు. అత్యంత క్రూరమైన ఫాసిస్టు అడాల్ఫ్ హిట్లర్ ఆలోచనల నుంచి స్ఫూర్తి పొందిన ఆర్ఎస్ఎస్ కు సెక్యులరిజం అనే మాటను వినడం కష్టంగానే వుంటుంది. హిట్లర్ ఎదుగుదల అంతా కమ్యూనిజం వ్యతిరేకత, యూదు వ్యతిరేకతతోను, జర్మన్ జాతీయవాదంతోనూ నిండిపోయింది. భారతద ేశంలో ఆర్ఎస్ఎస్ ఇదేవిధంగా పనిచేస్తుంది. సంఘ్ పరివారీయులు మాత్రమే దేశభక్తులని, హిందువులు కానివారు భారతీయులు కారని వారి ప్రచారం. బిజెపి పదేళ్లుగా అధికారంలో ఉంది. అంతేగాక ఈ ఆలోచనకు ఆమోదం పొందేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇందులో ముఖ్యమైనది రాజ్యాంగ సంస్థలన్నింటినీ ఆర్ఎస్ఎస్ అధీనంలోకి తీసుకురావడం. ఇందులో భాగంగానే సంఘ్ పరివార్ ప్రయోజనాలకు అనుగుణంగా కొన్ని కోర్టు తీర్పులు వెలువడుతున్నాయి. మొత్తం రాష్ట్రాల గవర్నర్లు ఆర్ఎస్ఎస్ కీలుబొమ్మలు. ప్రస్తుత రాజ్యాంగాన్ని మార్చడం ద్వారా మనుస్మృతి ఆధారంగా భారత దేశాన్ని మత రాజ్యంగా మార్చడానికి ఆర్.ఎస్.ఎస్ ప్రయత్నిస్తోంది. సంఘ్ కార్యకర్త అయిన నరేంద్ర మోడీని ఉపయోగించి అత్యంత వేగంగా ప్రతి ఎత్తుగడా వేస్తున్నది. బిజెపి ప్రభావం లేని రాష్ట్రాల్లో వీలైనంత వరకు సంఘ్ పరివార్ ఆలోచనలను వ్యాప్తి చేయడానికి గవర్నర్లను సాధనాలుగా ఉపయోగించుకుంటోంది. ఇందులో భాగంగానే కేరళలోని యూనివర్సిటీలను కబ్జా చేసేందుకు గవర్నర్‌ను వినియోగించు కుంటున్నారు. ఇప్పుడు తమిళనాడు గవర్నర్ ఏకంగా రాజ్యాంగాన్నే తిరస్కరించారు. అయితే రాజ్యాంగం చెల్లదని రేపు స్వయంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించినా ఆశ్చర్యపోనక్కర్లేదు. మోడీ పరిపాలన ఆ దిశగానే సాగుతోంది. దీనికి వ్యతిరేకంగా భారత ప్రజలు ఏకతాటిపై నిలవకపోతే మన దేశం పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ తరహాలో మతతత్వ రాజ్యంగా మారిపోతుంది.

## జపాన్ పర్యటనలో ఉప ముఖ్యమంత్రి భట్టి ..



హైదరాబాద్ - వారం రోజుల అమెరికా పర్యటన తర్వాత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు మూడు రోజుల పర్యటనకు జపాన్ చేరుకున్నారు. సోమవారం మధ్యాహ్నం హానిడా విమానాశ్రయంలో దిగిన ఆయనకు భారత రాయబార కార్యాలయ ప్రతినిధులు అజయ్ సేథి, మధుసూదన్, అమన్ ఆకాష్ ఆయనకు స్వాగతం పలికారు. ఆయనతోపాటు రాష్ట్ర బృందం లో ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి కే రామకృష్ణ రావు, ఇంధన శాఖ కార్యదర్శి డి. రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండి ఎన్ .బలరామ్ ఈ పర్యటన లో పాల్గొంటున్నారు. పర్యావరణహిత పరిశ్రమలు, అత్యాధునిక మైనింగ్ సంబంధిత టెక్నాలజీ, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ల ఏర్పాటు తదితర అంశాల పరిశీలనకై ఈ బృందం జపాన్ లోని పలు ప్రముఖ పరిశ్రమలను సందర్శించడంతోపాటు వివిధ దిగ్గజ కంపెనీలతో సమావేశాలు నిర్వహించనున్నది. అభివృద్ధి పథంలో ముందుకు పోతున్న తెలంగాణ రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్తు పరిశ్రమలకు తోడ్పాటు, వివిధ పరిశ్రమల్లో భాగస్వామ్యం వంటి అంశాలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆ దేశ ప్రముఖ కంపెనీల, పారిశ్రామికవేత్తలతో చర్చించనున్నారు. ఇక ఈ పర్యటనలో భారత రాయబారి సిబి జార్జి ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి కి జపాన్ దేశంలో గల పరిశ్రమలు, తెలంగాణలో పెట్టుబడులకు, భాగస్వామ్య పరిశ్రమలకు గల అవకాశాలపై సంక్షిప్తంగా వివరించారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి గౌరవార్థం భారత రాయబార కార్యాలయం ఏర్పాటు చేసిన ఇందులో భట్టి విక్రమార్క ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 1వ తేదీ ఉదయం పెట్టుబడులతో వచ్చే కంపెనీల తో రౌండ్ టేబుల్ సమావేశం , వివిధ పారిశ్రామిక వేత్తల తో విడివిడిగా సమావేశాలు, అదే రోజు సాయంత్రం యమాంషి గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ సందర్శన లో ఉప ముఖ్యమంత్రి పాల్గొంటారు. 2 వ తేదీన తోషిబా, కవాసాకి ,యాక్లహామ పరిశ్రమలను సందర్శిస్తారు. అదే రోజు రాత్రి ఒకాస చేరుకోని 3తేదీన పానాసోనిక్ హెడ్ క్వార్టర్స్ సందర్శిస్తారు.అనంతరం నాలుగో తేదీన రాష్ట్ర బృందం హైదరాబాద్ కు చేరుకోనుంది.

## దేవుడినైనా రాజకీయాలకు దూరంగా పెట్టండి





**అమరావతి,:** తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. 'లడ్డూలో కల్తీ జరిగిందని నిర్ధారించారా? లడ్డూలను టెస్టింగ్‌కు పంపారా? కల్తీ జరిగిందని గుర్తించిన తర్వాత ఆ నెయ్యిని లడ్డూ తయారీలో వినియోగించారా అలా వినియోగించినట్లు ఆధారాలు లేవు. విచారణ జరగకుండానే లడ్డూ కల్తీ జరిగిందని ప్రకటన చేయడం భక్తుల మనోభావాలను దెబ్బతీస్తోంది' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. తిరుమల లడ్డూ కల్తీ జరిగిందన్న రిపోర్టుపై సెకండ్ ఒపీనియన్ తీసుకున్నారా? అని ప్రభుత్వం తరఫు న్యాయవాదిని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. 'మైసూర్/ ఘజియాబాద్ ల్యాబ్‌ల నుంచి ఎందుకు ఒపీనియన్ తీసుకోలేదు? ఇతర సప్లయర్ల నుంచి శాంపిల్స్ ఎందుకు సేకరించలేదు? ముందుగానే పరీక్షలకు ఎందుకు పంపలేదు? కల్తీ జరిగినట్లు సాక్ష్యాలు చూపండి. దేవుడినైనా రాజకీయాలకు దూరంగా పెట్టండి' అంటూ కీలక వ్యాఖ్యలు చేసింది. తిరుమల నెయ్యి కల్తీ వ్యవహారంలో సీఎం చంద్రబాబు, టీటీడీ ప్రకటనలపై స్పష్టత ఇవ్వాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. 'నెయ్యిలో మీరు చెప్పిన అవశేషాలు ఉన్నాయా? సెప్టెంబర్ 18 నాటి సీఎం ప్రకటనకు ఆధారం లేదు. ఆ నెయ్యి వాడలేదని టీటీడీ చెబుతోంది' అని సుప్రీం తెలిపింది. అయితే గతంలో ఇదే కాంట్రాక్టర్ 4ట్యాంకర్ల నెయ్యి సరఫరా చేశారని, కల్తీ నెయ్యి వినియోగం జరిగిందని భావిస్తున్నామని ప్రభుత్వ తరఫు న్యాయవాది కోర్టుకి తెలిపారు.

## మహిళలను వ్యక్తిగతంగా అవమానించడం సరికాదు




హైదరాబాద్: మహిళా మంత్రిని అని కూడా చూడకుండా అవమానిస్తూ తనపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని కొండా సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. భారాస సోషల్ మీడియా శ్రేణులు దారుణమైన పోస్టులు పెట్టాయని అన్నారు. అధికారం కోల్పోయిన బాధలో భారాస నేతలు ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదని, కవితపట్ల ఎవరైనా ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే.. కేటీఆర్ సమర్థిస్తారా? అని ప్రశ్నించారు. డబ్బులిచ్చి మహిళలను ట్రోల్ చేయించడం సరికాదని హెచ్చరించారు. "మొదట్నుంచి మహిళలను కేటీఆర్ దారుణంగా అవమానిస్తున్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తే.. బస్సుల్లో డిస్కో డ్యాన్స్ చేస్తున్నారని అవమానించారు. చేనేత కార్మికులకు కేటీఆర్, భారాస ప్రభుత్వం చేసిందేమీ లేదు. ప్రభుత్వ విధానాల పరంగా ఎన్ని విమర్శలు చేసినా తట్టుకుంటాం. మహిళను వ్యక్తిగతంగా అవమానించడం సరికాదు." అని కొండా సురేఖ తీవ్రంగా స్పందించారు.

## అమిత్‌షా మణిపూర్, కులగణనపై దృష్టి సారించాలి



న్యూఢిల్లీ : దేశంలో తీవ్ర అంశాలైన మణిపూర్, కులగణనపైన దృష్టి సారించాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు సూచించారు. పట్టణాల్లోని సెప్టిక్ ట్యాంకులు, మురుగు కాల్వలను శుభ్రపరిచే కార్మికుల్లో 92 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, ఓబిసి వర్గాలకు చెందినవారేని ప్రభుత్వ విడుదల చేసిన తాజా సర్వే నివేదిక తెలిపింది. ఈ సర్వే గురించి సోమవారం ఎక్స్ వేదికగా ఖర్గే ప్రస్తావించారు. పట్టణ మురుగు కాల్వలు, సెప్టిక్ ట్యాంక్‌లను శుభ్రపరిచే కార్మికుల్లో 92 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, ఓబిలకు చెందినవారేనని మీ ప్రభుత్వం చేపట్టిన సర్వే చెబుతోంది. మణిపూర్, జనగణన, కులగణన వంటి తీవ్రమైన అంశాలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా దృష్టి పెట్టాలి అన్నారు. బిజెపి కులగణనకు వ్యతిరేకమని, కులగణన చేపడితే ఎస్సీ, ఎస్టీ, ఓబిసి, ఇడబ్ల్యుఎస్ ఇతర తరగతుల వారు ఏ పని ద్వారా జీవనోపాధి పొందుతున్నారో, వారి ఆర్థిక, సామాజిక స్థితిగతులు ఏమిటో, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందుతున్నారో దేశమంతా తెలుస్తుంది. అందుకే బిజెపి ఈ అంశాలను పట్టించుకోవడంలేదని ఖర్గే విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కులగణనకు కట్టుబడి ఉందని ఆయన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. కాగా, ఆదివారం జమ్మూకాశ్మీర్‌లో కథువాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఖర్గే స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. అయినప్పటికీ ఆయన మోడీని గద్దె దించేవరకు తాను చనిపోనని చెప్పారు. ఖర్గే వ్యాఖ్యలపై హోంమంత్రి అమిత్‌షా మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు అవమాకర వ్యాఖ్యలు చేశారంటూ విమర్శించారు.

## పవన్ కల్యాణ్ మాటలను సమర్థిస్తున్నా



అమరావతి: హిందూ ధర్మం ప్రమాదంలో ఉందనడానికి లడ్డూ అంశం క్లైమాక్స్ లాంటిదని జనసేన జాతీయ కార్యదర్శి నాగబాబు అన్నారు. సనాతన ధర్మం బతకడం నేర్పించిందని, దానికి అన్యాయం జరుగుతోందనే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడారని తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. " పవన్ కల్యాణ్ మాటలను పూర్తిగా సమర్థిస్తున్నా. హిందూ దేవాలయాలు, ధార్మిక మండళ్లు హిందువులే నిర్వహించాలి. ప్రభుత్వాల నిర్ణయాలు కోట్లాది మంది హిందువులపై ప్రభావం చూపుతున్నాయనేదే పవన్ కల్యాణ్ బాధ. అన్ని మతాలతో కలిసి ఉండే వ్యక్తి పవన్ కల్యాణ్. హిందూ ధర్మ రక్షణ మండలి ఏర్పాటు చేయాల్సిన అవసరముంది." అని అన్నారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, దోషులెవరున్నా బయటకు వస్తారని తెలిపారు. వైకాపా నాయకులు చేస్తున్న విమర్శలకు సమాధానాలు చెప్పాల్సిన అవసరం లేదన్నారు.

# మరో సీఎంపై ఈడీ కన్ను, ఇప్పటికే ఇద్దరు జైలుకు, స్కామ్ లో భార్య పేరు





ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, జార?ండ్ సీఎం హేమంత్ సోరన్, మరో ఇద్దరు ఎంపీలను ఇదే ఏడాదిలో ఈడీ అధికారులు అరెస్ట్ చేసి జైలుకు పంపించారు. మనీలాండరింగ్ కేసుల్లో ఇద్దరు సీఎంలు అరెస్టు కావడం కలకలం రేపింది. ఇదే ఏడాదిలోనే ఈడీ అధికారులు ఈ సంచలన కేసులు నమోదు చేశారు. ఇద్దరు సిట్టింగ్ సీఎంలపైన కేసులు నమోదు చేసిన ఈడీ అధికారులు వారిని అరెస్టు చేసి జైలుకు పంపించడంతో ప్రతిపక్షాలు కేంద్రంలోని ఎన్ డీఏ ప్రభుత్వం పైన, బీజేపీ నాయకులపైన తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఇప్పుడు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కూడా ఈడీ అధికారులు కేసులు నమోదు చేస్తారనే ఆందోళనలో ఉన్నారని సమాచారం. కర్ణాటక లోకాయుక్తలో నమోదైన కేసులను పరిశీలించి వివరాలు తెలుసుకొని సీఎం సిద్ధరామయ్య పై ఈడీ అధికారులు కేసు నమోదు చేయడానికి సిద్ధమవుతున్నారని సమాచారం. ముడా స్కామ్ కు సంబంధించి సీఎం సిద్ధరామయ్య, ఆయన భార్య పార్వతి, సీఎం బావ మల్లికార్జున స్వామి, సిద్ధరామయ్య బావకు భూమి విక్రయించిన ఆ భూమి మాజీ యజమాని దేవరాజ్ పైన ఇప్పటికే అధికారులు కేసులు నమోదు చేశారు.

కుప్పంలో కామిడీలు చేస్తున్న అధికారులు, సీఎం చెవిలో !!

తన సొంత నియోజక వర్గం కుప్పంలో జరిగిన అక్రమాలపై విచారణ చేస్తున్న అధికారుల తీరుపై సీఎం చంద్రబాబు నాయుడు మండిపడ్డారని తెలిసింది. కుప్పం గ్రామీణ అభివృద్దీకరణ (రెస్కో) అక్రమాలపై నమోదైన కేసులు అధికారులు తూతూ మంత్రంగా దర్యాప్తు చేస్తుండడంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిసింది. సీఎం సిద్ధరామయ్య పై విచారణ చేయడానికి లోకాయుక్త పోలీసులకు అనుమతి ఇస్తూ కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ ఇటీవల ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే సిద్ధరామయ్య, ఆయన భార్య పార్వతి, బావ మల్లికార్జున స్వామి, భూ యజమాని దేవరాజుపైన కేసులు నమోదు అయ్యాయి. దేవరాజ్ అనే వ్యక్తి మైసూర్ సిటీ వెలుపల 3.16 ఎకరాల భూమిని మల్లికార్జున స్వామికి చాలా సంవత్సరాల క్రితం విక్రయించారు. 2010లో మల్లికార్జున స్వామి ఆభూమిని సీఎంసీ సిద్ధరామయ్య భార్య పార్వతికి బహుమతిగా ఇచ్చారు. సీఎం సిద్ధరామయ్య భార్య పార్వతి సోదరుడే మల్లికార్జున స్వామి. ఆ తర్వాత ఆ భూమిని ముడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ముడా అధికారులకు భూమి ఇచ్చిన తర్వాత 2021లో సిద్ధరామయ్య భార్య పార్వతి మైసూర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ముడా) నుండి 14 ఇంటి స్థలాలు తీసుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. సీఎం సిద్ధరామయ్య ఆయన పలుకుబడి ఉపయోగించి ముడా నుండి 14 ఇంటి స్థలాలు ఆయన భార్య పార్వతి పేరుతో బదిలీ చేయించారని ఆరోపణలు ఉన్నాయి. సీఎం సిద్ధరామయ్యతో పాటు ఆయన కుటుంబ సభ్యుల మీద ఫిర్యాదు చేసిన వ్యక్తి ఇప్పుడు ఈడీ అధికారులకు కూడా ఫిర్యాదు చేశారు. సిద్ధరామయ్య సీఎం హెూదాలో ఉన్నందున లోకాయుక్త పోలీసులు కూడా ఈ కేసును సక్రమంగా దర్యాప్తు చేసే అవకాశాలు తక్కువగా ఉన్నాయని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ విషయాలను పరిగణలోకి తీసుకున్న ఈడీ అధికారులు ఒకటి రెండు రోజుల్లో సీఎం సిద్ధరామయ్య, ఆయన కుటుంబ సభ్యుల పైన కేసు నమోదు చేసే అవకాశం ఉందని జోరుగా ప్రచారం జరుగుతోంది. ముడా స్కామ్ లో తనపైన నమోదైన కేసులో విచారణ నిలిపివేయాలని సీఎం సిద్ధరామయ్య ఇటీవల కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. సీఎం సిద్ధరామయ్య పైన నమోదైన కేసుల విచారణ నిలిపివేయడానికి కర్ణాటక హైకోర్టు నిరాకరించింది. సెప్టెంబర్ 24వ తేదీన సీఎం సిద్ధరామయ్యపై నమోదైన కేసులు దర్యాప్తు చెయ్యడానికి కర్ణాటక హైకోర్టు లోకాయుక్తకు అనుమతి ఇచ్చింది. ఆనాటి ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, ఝార?ండ్ సీఎం హేమంత్ సోరన్ పై కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్లే ఈడీ అధికారులు ఇప్పుడు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య పైన కూడా కేసులు నమోదు చేసే అవకాశం ఉందని సమాచారం.

# మహాత్ముడి 'వీలునామా'



ఏర్పాట్లుచేశారు. కానీ గాంధీజీ దానిని తిరస్కరించి రైలు ప్రయాణానికి ఒప్పుకున్నారు. మూడవతరగతి ప్రయాణపు ఏర్పాట్లను ఆయన మనుబెహన్‌కు అప్పగించాడు. కానీ సౌకర్యం కోసం ఆమె రెండు పెట్టెలను ఎన్నుకొన్నది. దానికి మనుపై ఆగ్రహించిన బాపు ఒక పెట్టెను ఖాళీచేయించి వేలాడుతూ ప్రయాణంచేస్తున్న ఇతర ప్రయాణికుల కోసం వాడవలసిందని స్టేషన్ అధికారిని కోరారు. మొదట ఆ అధికారి ఒప్పుకోలేదు. 'మనకు అవసరం లేని దానిని వాడడం హింసాత్మకమైనది. తనకు లభించిన ఒక అదనపు హక్కును ఈ అమ్మాయి దుర్వినియోగం చేయడాన్ని సమర్థించి ఆమెను చెడగొడతారా?' అంటూ అతన్ని మందలించి, సరేననిపించారు గాంధీ.

గాంధీజీ పిలుపు మేరకు 'డు ఆర్ డై' నినాదంతో 1942 ఆగస్టు 9న క్విట్ ఇండియా ఉద్యమం ఆరంభమైంది. గాంధీ కస్తూర్బాలను పూనాలోని ఆగాఖాన్ ప్యాలెస్‌లో బ్రిటిష్ ప్రభుత్వం నిర్బంధంలో ఉంచింది. గాంధీకి వరుసకు మనవరాలైన 14 ఏళ్ల మనుబెహన్ గాంధీని కూడా ఉద్యమంలో పాల్గొన్నందుకు నాగపూర్ జైల్లో బందీగా ఉంచారు. ఆ తర్వాత తొమ్మిది నెలలకు కస్తూర్బా అనారోగ్యం కారణంగా ఆమెకు సపర్యలు చేయడానికి ప్రభుత్వం మనుబెహన్‌ను కూడా ఆగాఖాన్ ప్యాలెస్‌కు తరలించింది. కస్తూర్బా మరణం తర్వాత, కొంతకాలం సేవాగ్రాంలో ఉన్న మనుబెహెన్, ఆ తరువాత కొద్దికాలం చదువు నిమిత్తం వేరే ప్రాంతాలకు వెళ్ళి తిరిగి గాంధీని చేరుకున్నది. అప్పుడు ఆయన బీహార్‌లోని నోవాఖలిలో మతకలహపు మారణహెూమాన్ని ఆర్పివేసే కార్యక్రమంలో తలమునకలై ఉన్నారు. ఆయనకు నీడలా వెన్నంటి ఉండి సపర్యలు చేసింది మనుబెహన్. 1948లో గాంధీజీ హత్యచేయబడిన మరుసటిరోజు వరకు ప్రతిరోజూ ఆయన దినచర్యలను, వివిధ అంశాలపై గాంధీ ఆలోచనలను మనుబెహన్ అక్షరబద్ధం చేసింది. ఆ డైరీలు గాంధీజీ 'వీలునామా' వలె తనకు మార్గదర్శకంగా ఊన్నాయని 'బాపు –మై మదర్' అనే తన పుస్తకంలో పేర్కొన్నది. అవి గాంధీజీ స్వభావం, కార్యక్రమాలను ప్రతిఫలిస్తాయని ముందుమాట రాసిన ప్రముఖ గాంధేయవాది కె.జి.మష్రువాలా అభిప్రాయపడ్డారు. ప్రజల సంపదను ఒక వ్యక్తి స్వప్రయోజనాలకు వాడుకోవడం హింసాత్మకమైనదని బాపు అభిప్రాయం. 1947లో వైస్రాయిగా ఢిల్లీ వచ్చిన మౌంట్ బాటన్ గాంధీతో సమావేశానికై ఆహ్వానం పంపాడు. ఆ మేరకు, ప్రభుత్వాధికారులు గాంధీజీ ఢిల్లీ చేరుకోవడానికి విమానప్రయాణపు

నోవాఖలి యాత్రలో భాగంగా ఒకరోజు బయలుదేరవలసిన సమయానికి ఐదు నిమిషాలు ఆలస్యం చేసినందుకు మనుబెహన్‌ను గాంధీజీ చీవాట్లుపెట్టారు. 'నువ్వు 500 మందివి... ఐదు నిమిషాలు దొంగలించావు. దీనిని భరించలేను. నేను వెళుతున్నాను. నువ్వు నా వెనక వచ్చేయి. నేను బయలుదేరే సమయం 7 గంటలని ప్రజలకు చెప్పినప్పుడు, రెండు సెకండ్లు ఆలస్యమయినా అది నాకు బాధ కలిగిస్తుంది.'. నోవాఖలి పర్యటనలోనే మరొకరోజు ఒక ఊరు నుండి మరొక ఊరుకు వెళ్లే క్రమంలో గాంధీజీ స్నానం చేసేపుడు ఒళ్ళు రుద్దుకునేందుకు వాడే ఒక గరుకు రాయిని మనుబెహన్ మరచిపోయింది. అందుకు శిక్షగా ఆమెను ఒంటరిగా ఆ ఊరికి తిరిగివెళ్లి ఆ రాయిని తీసుకురావాలని ఆజ్ఞాపించారు. ఆ విషయాన్ని వివరిస్తూ ఆమె రాసిన కథనం ఆసక్తికరంగా ఉంటుంది: 'అవసరమైన ప్రతిదాని పట్ల ఎంత శ్రద్ధగా ఉండాలనే పాఠం ఇవాళ నువ్వు నేర్చుకున్నావు. ఇలాంటి రాళ్లు ఎన్ని కావాలనుకున్నా దొరుకుతాయి కదా అని అశ్రద్ధ కూడదు' అంటూ గాంధీజీ తనను మెచ్చుకున్నట్లు ఆమె రాసింది. 'బాపూ, ఇంత పిసినారిగా ఎందుకు ఉండాలి?' అని హాస్యంగా ఒకసారి మనుబెహన్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఓ చిన్న గుడ్డ ముక్కను లేదా కొన్ని చుక్కల కిరసనాయిల్‌ను కూడా ఎలా పొదుపు చేయాలో, ఆ పొదుపు మనకు ఎలా లాభిస్తుందో అనే విషయాన్ని ఆయన వివరించిన తీరును ఉటంకిస్తూ బాపు ఒక గొప్ప బోధకుడు అని ఆమె వ్యాఖ్యానించింది. మరొకరోజు మలమూత్రాదులు ఉన్న దారిని శుభ్రం చేసి, గాంధీజీ తన సిద్ధాంతాల పట్ల ఎంత ఆచరణాత్మకంగా ఉండేవారో మను మనకు తెలియజేస్తుంది. 'ఆకలి అయినప్పుడు అన్నం తింటే ఎలా తృప్తిగా ఉంటుందో, అలాగే ఈ పారిశుద్ధ్యపు పని నాకు అంతులేని సంతోషాన్ని ఇస్తుంది' అని ఆ సందర్భంగా గాంధీ అన్నారు. నోవాఖలి యాత్రలో బాపు క్యాంపు నిర్వహణ చూసుకునే సతీష్‌బాబు తయారుచేసిన 'టెంట్'ను రాజభవనం లాగ ఉందని, అందువల్ల దానిని తాను వాడనని, మరోలాగా వాడుకోమని ఓ ఊరిలో వదలి వేశాడు గాంధీ. అదే సందర్భంలో తాను చెప్పులు వాడకూడదని నిర్ణయం తీసుకున్నారు. 'గుళ్ళు, మసీదులు, చర్చిలు లాంటి పవిత్ర స్థలాలకు వెళ్ళినప్పుడు మనం చెప్పులు బయటే వదిలి లోనికివెళ్తాం. నేను దరిద్ర నారాయణుని దర్శనానికి వెళుతున్నాను. నేను కలుసుకోబోతున్నవారి కుటుంబ సభ్యులు లూటీ చేయబడ్డారు. అమాయక స్త్రీలు, పిల్లలు ఊచకోతకు గురయ్యారు. వాళ్ళ నగ్న శరీరాలపైన కప్పుకోవడానికి సరైన గుడ్డలు లేవు. అలాంటి నేలపైన వాళ్లను కలవడం నా మటుకు నాకు ఓ పవిత్ర యాత్ర కాబట్టి చెప్పులు వేసుకోవడం ఎలా వీలవుతుంది?' మరొక సంఘటనలో, తనకు స్వాగతం చెప్పడానికి ఊరంతటిని పూలతో అలంకరించిన ఆ గ్రామస్తుడైన కాంగ్రెస్ కార్యకర్తపై ఆయన కోపం చేశాడు: 'ఈ ఊళ్ళో డబ్బు ఎక్కువైనట్లుంది. లేకపోతే ఇంత కష్టసమయంలో ఈ అలంకరణ గురించి మీరు ఆలోచించేవారు కాదు. అంతేగాక నువ్వు ఒక కాంగ్రెస్ కార్యకర్తవు. జైలుకు వెళ్లావు, ఈ చిన్న ఖద్దరు ధోతీ ధరిస్తావు. అయినా కూడా ఈ విదేశీ దారాలు, రిబ్బన్లు వాడావు. ఇవాళ ప్రజాసేవకులుగా గుర్తింపబడినవారు ఒకవేళ రేపు గౌరవప్రదమైన స్థానాలు అలంకరిస్తే, ఇలాగే ఖరీదైన పూలమాలలు ఇవ్వడం, తీసుకోవడం చేస్తారా?' వెంటనే గ్రామస్తులు ఆ అలంకరణలను తొలగించి, ఆ తర్వాత వాటిలోని దారాలను బట్టను నేసేందుకు వినియోగించారు. 14 ఆగస్టు 1947 అర్ధరాత్రి దేశమంతా స్వాతంత్ర్య సంబరాలు జరుపుకుంటున్న సమయంలో, కలకత్తాలో బస చేసి ఉన్న గాంధీజీ వద్దకు వచ్చిన కొందరు నాయకులను ఉద్దేశించి ఆయన కొన్ని విషయాలు చెప్పారు. 'చూడండి! ఈ రోజు నుండి మీరంతా ముళ్ళ కిరీటాలు ధరించవలసి ఉంటుంది. ఇవాళ ఎంత నిరాడంబరంగా ఉన్నారో, రేపు అధికారం వచ్చిన తర్వాత కూడా అలాగే ఉండాలి. విలాసాలకు, ఆడంబరాలకు లోనుకాకండి. నిరాడంబరత, అణకువ, అహింస, సహనంతో ప్రజలకు మార్గదర్శకులుగా నిలవండి. పల్లెటూర్లను బాగు చేయండి. మీకు అసలైన పరీక్ష ఇప్పుడు మొదలవుతోంది. ఇన్నాళ్ల బ్రిటిష్ పాలనలో మీకు పరీక్ష లేదు, కానీ ఈ రోజు నుండి వరుస పరీక్షలు మొదలవుతాయి'. అలాగే, 'ఎవరైనా మనకు స్వపరిపాలన, మంచి పరిపాలన మనదేశానికి తేగలరు అంటే... అది కేవలం మన స్త్రీలే అని నేను ఘంటాపదంగా చెప్తున్నాను' అని ఒక సందర్భంలో స్త్రీల గురించి బాపూజీ ఎంతో విలువైన వ్యాఖ్య చేశారట. మనుబెహన్ తన 'బాపు –మై మదర్'లో 14 అంశాలుగా ప్రచురించబడిన వ్యాసాలు 'భావ్‌నగర్ సమాచార్' అనే గుజరాతీ వారపత్రికలో ధారావాహికగా వెలువడ్డాయి. ఆమె జీవించి ఉన్న రోజుల్లోనే అవి పుస్తక రూపంలో ప్రచురితమైనాయి. గుజరాతీలో రాసిన ఆ పుస్తకాన్ని ఆమె మిత్రురాలు చిత్రాదేశాయ్ ఇంగ్లీష్‌లోకి అనువదించింది. ఆమె రాసిన డైరీలు మాత్రం ఆమె మరణం (1969) తర్వాత చాలాకాలానికి లభించడంచేత 2019లో ముద్రించబడ్డాయి. అక్టోబర్ 2 గాంధీజీ జన్మదినం. అయితే, పంచాంగం ప్రకారం భాద్రపద మాసం శుక్లపక్షం ద్వాదశి రోజున కూడా ఆయన జన్మదినాన్ని జరుపుకునేవారట.

# చంద్రబాబుపై సుప్రీం వ్యాఖ్యలపై మాజీమంత్రి రోజా రియాక్షన్!



**అమరావతి,:** తిరుమల శ్రీవారి లడ్డు కల్తీ వివాదం పైన నేడు సుప్రీంకోర్టులో విచారణలో సుప్రీం ధర్మాసనం చంద్రబాబుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది . తిరుమల లడ్డు వ్యవహారంలో చంద్రబాబు చేసిన ఆరోపణలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి బిజెపి మాజీ ఎంపీ సుబ్రమణ్యా స్వామి దాఖలు చేసిన పిటిషన్ లపై విచారణ చేపట్టిన సుప్రీం ధర్మాసనం ఈరోజు కీలక వ్యాఖ్యలు చేసింది.

### చంద్రబాబుకి సుప్రీం చివాట్లు

దేవుడిని రాజకీయాల్లోకి లాగొద్దని, చంద్రబాబు తన వ్యాఖ్యలతో కోట్లాదిమంది భక్తుల మనోభావాలను గాయపరిచారని సుప్రీం ధర్మాసనం అభిప్రాయం వ్యక్తం చేసింది. నెయ్యి కల్తీ జరిగిందని సాక్ష్యం ఉందా? నెయ్యి కల్తీ పైన సెకండ్ ఒపీనియన్ తీసుకున్నారా? అంటూ సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. జూలైలో రిపోర్టు వస్తే సెప్టెంబర్ లో చెప్పారు ఎందుకు అంటూ ప్రశ్నించిన సుప్రీంకోర్టు కనీసం దేవుడినైనా రాజకీయాలకు దూరంగా పెట్టాలని చివాట్లు పెట్టింది.

### సుప్రీం వ్యాఖ్యలపై స్పందించిన రోజా

అక్టోబర్ మూడవ తేదీ వరకు ఈ కేసును వాయిదా వేసింది. ఇక సుప్రీంకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో మాజీ మంత్రి రోజా స్పందించారు చంద్రబాబు పూర్తిగా తన స్వలాభం కోసం పవిత్రమైన తిరుపతి లడ్డు మీద నింద వేసి ఈరోజు శ్రీవారి భక్తులందరి మనోభిప్రాయాలను దెబ్బతీశారని, మళ్ళీ ఆ భక్తుల మనోభావాలను పునరుద్ధరించాలని దానికి సుప్రీంకోర్టు కలుగజేసుకొని కేసును స్వీకరించటం జరిగిందని పేర్కొన్నారు.

### చంద్రబాబు టార్గెట్ కేవలం జగన్

ఈ కేసులో సుప్రీంకోర్టు డైరెక్ట్ గా విచారణ జరిపితే చంద్రబాబు నాయుడు అండ్ కో యొక్క అబద్ధాలు కచ్చితంగా బయటకు వస్తాయని మాజీ మంత్రి రోజా పేర్కొన్నారు. ఒక సీఎం స్థాయిలో తప్పు జరిగిందా లేదా అన్నది విచారణ జరపకుండా ఎటువంటి సాక్షాధారాలు లేకుండా కేవలం జగన్మోహన్ రెడ్డిని టార్గెట్ చేసి ఆయన మీద నింద వెయ్యాలి, ఆయనను హిందువులకు దూరం చేయాలి అన్న ఉద్దేశంతోనే చంద్రబాబు వ్యాఖ్యలు చేశారన్నారు.

### చంద్రబాబు వేసిన సిట్ పై రోజా అభిప్రాయం ఇదే

ఈరోజు సుప్రీంకోర్టు కేసును తీసుకునే వరకు హడావిడిగా సిట్ వేసి విచారణ జరిపిస్తున్నారని ఉన్నత స్థాయి విచారణ జరిగితే తాను చెప్పిన అబద్ధం బయటపడుతుంది అన్న భయంతో చంద్రబాబు సిట్ వేశారని రోజా అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక చంద్రబాబు వేసిన సిట్ అధికారులు చంద్రబాబు చేసిన ప్రకటనకే లోబడి వారు కూడా అబద్ధాలు మాట్లాడుతారని నిజాలు చెప్పరని మాజీ మంత్రి రోజా అభిప్రాయపడ్డారు.

సీబీఐ విచారణ జరిగితే అన్నీ బయటకు వస్తాయన్న రోజా చంద్రబాబు వేసిన సిట్ సిట్ అండ్ స్టాండ్ కు తప్ప దేనికి పనికిరాదని అర్థమైందని ఆమె అన్నారు. అందుకే తాము మొదటి నుంచి సుప్రీంకోర్టులో విచారణ జరగాలని, సిబీఐ విచారణ జరగాలని డిమాండ్ చేశామని, అదే గనక జరిగితే చంద్రబాబు నాయుడు అండ్ కో మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు చేసిన ప్రయత్నం బయటకు వస్తుందని, అందరికీ బుద్ధి చెప్పే అవకాశం దొరుకుతుందని రోజా అభిప్రాయపడ్డారు.

### సిబిఐకి అప్పగించి సిట్టింగ్ జడ్జి పర్యవేక్షణలో విచారణ చెయ్యాలన్న రోజా

ఈరోజు విచారణ ప్రారంభమైంది కాబట్టి ఈ కేసు విచారణను సిబిఐకి అప్పగించి సిట్టింగ్ జడ్జి పర్యవేక్షణలో విచారణ జరిగితే ఖచ్చితంగా హిందువుల మనోభావాలను గౌరవించిన వాళ్ళమవుతామని, లేకపోతే చంద్రబాబు నాయుడు వేసిన ఈ నింద పవిత్రమైన లడ్డుని తినాలా వద్దా? దీంట్లో ఏం కలిసిందో ఏమో అన్న అనుమానాలను భక్తులకు కలిగిస్తుందని రోజా అన్నారు.

### సుప్రీం ధర్మాసనం కలుగజేసుకోవాలి

తిరుమలకు వచ్చిన వారు తిరుపతి లడ్డు తినకుండా వెళ్ళిపోతుంటే తిరుపతి అమ్మాయిగా నాకు చాలా బాధేస్తుందని రోజా వ్యాఖ్యానించారు. తిరుమల లడ్డు వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోట్లాది హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ వ్యవహరించిన తీరుపై సుప్రీంకోర్టు సీరియస్ అయిన అంశాన్ని స్వాగతిస్తున్నానని పేర్కొన్నారు. చంద్రబాబు కను సన్నలలో ఏర్పాటు చేసిన సిట్ పై తమకు ఏమాత్రం నమ్మకం లేదని ఈ కేసులో సుప్రీంకోర్టు కలుగజేసుకోవాలని కోరుతున్నానని మాజీ మంత్రి రోజా సుప్రీం ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు.